PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — శుక్రవారం — 8-1-1982 — సంపుటం : 68 — సంచిక : 276—పుటలు : 8

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినిమార్తలతో వెలువడుతున్నది. | తప్పక చదవండి

...ను కోబడే అసమానమైన పనితనం

ఎంకోర్ హెచ్‌డబ్ల్యు 621
• ఆల్ సాలిడ్ స్టేట్ మల్టీ బాండ్ అకాడమీ టివి

...డబ్ల్యు 321 (తటవులతో)
• మల్టీ బాండ్

...యండి :
లిమిటెడ్

ASP/EC/8157

★ నెలకు 1066 మంది హత్య

1981 లో ఎస్వీదార్‌లో జరిగిన దర్యాప్తులో ప్రతి 30 రోజులలో 1066 మంది హత్య గావింపబడ్డారు. 164 మంది జైలు పాలవ్వడమో లేదా విచారించకుండా పోవడమో జరిగింది. హత్య గావింపబడ వారంతా 16-30 ఏండ్ల లోపువారే. ప్రభుత్వం తీసుకున్న దమనీ చర్యలకు తట్టుకోలేక 229 మంది దేశం విడిచి పారిపోయారట.

★ అభినవ విక్రమార్కుడు

పుట్టపర్తి, జనవరి 7:

భర్యను కాపురానికి రమ్మనగా అమె రానందుకు, అత్తగారు కూడా వంత పాడుతూ విక్రమార్కుడ్డు అనే వ్యక్తి ఆగ్రహం చెంది అత్తగార్ని కత్తితో పొడిచి ఉదంతం ఇళ్ళకు వలుగులోకి వచ్చింది.

విక్రమార్కుడ్డు పుట్టపర్తికి చెందిన శ్రీమతి సరస్వతి కుమార్తె. జయమ్మ వివాహమాడ, అమె శ్రీపతి కాగానే పరారై అయాడు, అటు తర్వాత ఆమకు కుమారుడు పుట్టిన ఆరు మాసాలకు తిరిగి వచ్చి తన భార్యను తనతో పంపమన్నాడనీ, వారు నిరాకరించడంలో కత్తితో పొడిచి పరారైనాడనీ, గాయపడిన అత్తను ఆసుపత్రిలో చేర్చారని తెలిసింది. [పి. స.]

★ కుక్క సంవత్సరం

కుక్క విశ్వాసపాత్రమైన జంతువు అని చిన్నప్పుడూ చదువుకున్నాం. మనిషి కంటె అని కొంతమంది వ్యాఖ్యానించాలం. నీవానికి కూడా కుక్కను ఉపమానంగా చెబుతారు. కుక్క భైరవునికి వాహనం. బుద్ధుడ్డి లో నమకుడు చాలా గొప్పవాడు. కుక్కలు గూర్చిన కథలు పెక్కులు.

కుక్కమాంసం అంటే ఎగబడే వారున్నారు. దక్షిణ కొరియా దేశపు ఇళ్ళ వెనుక కొలంలో కుక్కమాంసం తింటారు. మంచి బలం ఇస్తుందని వారి నమ్మకం.

తోటి మానవుడి కంటె తోటి కుక్కను ప్రేమించేవారుంటారు. వాటి కోసం ఎంత శ్రమ అయినా పడతారు. దక్షిణ కొరియాలోని 22 ఏళ్ళ జకీ అనే యువకుడు తన దేశంలో కుక్కను చంపకుండా చెయ్యాలని శపథం పట్టి తన గ్రామం నుండి సియోల్ రాజధానికి 320 కి మీ. దూరం 4 రోజులలో నడిచివెళ్ళాడు. తన పెంపుడు కుక్కలు అలసి పోతాయని వాటిని వెంట పెట్టుకొని తాలేడు.

చాంద్రమాన కాలండరు ప్రకారం 1982వ కుక్క సంవత్సరం అంటారట.

★ చెట్టు విలువ ఎంత?

ఏటికు చెట్టు ఖరీదు రు. 5 వేలు ఉండొచ్చు. ఇది వర్తకులు చెప్పే ధర. కాని అటవీ సంపద అభివృద్ధి పొందాలన్న ప్రకృతి ప్రేమికుడిని ధర అడిగి తేచెట్టు ఖరీదు రు. 1.70 లక్షలు అంటాడు. చెట్టు కలవ కోసం పుట్టలేదు. అది వాతావరణానికి తోడు పడతాయి. ప్రాణవాయువును వదులుతాయి, నేలలోని నీటిని ఎక్కువ చేస్తాయి. నేల కోతను తగ్గిస్తాయి. పరిసర ప్రదేశాలను కలుషితం కాకుండా చేస్తాయి. అన్నిటి కంటె ముఖ్యం— 20 నేల జీవకృతులను ఇస్తాయి. శ్రీ సుందర్ లాల్ బహుగా చెప్పినట్లు ప్రాణం వాయువు పై నివసించే మనం పేర్కొన్నారు.

★ జనతా దర్బారు

దర్బార్ అంటే రాజుగారు కొలువు తీర్చటం. సర్వస్వం కవి, గాయకుడు, పండితపత్కారంగాడు. ప్రజల సమస్యలు వినడం నేలలు తేలితే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి నుండి తాలూకా స్థాయి వరకు ఉన్నతాధికారులు దర్బారులు తీర్చి ప్రజల మెప్పు వివాలి. ప్రజలు పుట ఈ దర్బారు అంటువరవాత అదితర విషయాలను చూడటం జరుగుతుంది.

పార్టీ వ్యవహారాలపై ప్రధానితో అంజయ్య, కోన సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 7

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కోన ప్రభాకరరావు గురువారంనాడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు.

ఆ తరువాత పత్రికా వారితో మాట్లాడుతూ శ్రీ అంజయ్య తాము ఉభయులూ సంస్థాపరమైన వ్యవహారాలను గురించి ప్రధానితో చర్చించామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ సంఘాల పునర్నిర్మాణంపంటి విషయాలను గురించి మాట్లాడామన్నారు.

ప్రధానమంత్రిని గురువారంనాడు మరి కొందరు ఇందిరా కాంగ్రెస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడ కలుసుకున్నారు. వీరిలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్‌సింగ్, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ దర్బారాసింగ్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రాంలాల్, మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ రిషాంగ్‌కీ షియాంగ్ వున్నారు.

శుక్రవారంనాడు ఇందిరా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరుగబోతున్నందు జరిగిన సమావేశాల్లో ప్రధానమంత్రి దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు. ఇందిరా కాంగ్రెస్ అధీనంలోగల రాష్ట్రాలన్నిటిముఖ్యమంత్రులను— పి. వి. సి. అధ్యక్షులను ఢిల్లీకిరావలసిందిగా పార్టీ అధిష్టానవర్గం యింతకు ముందు ఆదేశించింది.

శ్రీమతి గాంధి పి. వి. సి. అధ్యక్షులను విడిగా కలుసుకొని వారుబాధ పార్టీ సమస్యలు తెలుసుకున్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ సింగ్ ప్రధానితో 45 నిముషాలపాటు మాట్లాడారు. ఆయన తమ రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాల అమలును గురించి వివరించారు.

మరి ఇద్దరు ముఖ్యమంత్రులు శుక్రవారంనాడు కార్యవర్గ సమావేశం జరిగే లోపున ప్రధానిని కలుసుకొనగలరని తెలుస్తున్నది.

గురువారంనాడు జంగిల్ పట్టులో రాజకీయ పరిస్థితులే కాక ఆర్థిక విషయాలు, 20 అంశాల కార్యక్రమం అమలు, శాంతి భద్రతల పరిస్థితి, హరిజనులపై అత్యాచారాలు జరుగుతున్న ముప్పుగురువ పరిశీలించబడ్డాయి.

రేపటి సమావేశంలో శ్రీ వై. బి. చవాన్‌కు పార్టీలో అంతరంగా చేర్చుకుంటారు. శ్రీ జగజీవన్ రామ్, శ్రీ కె. సి. పంత్, శ్రీ ఎన్. డి. తివారీలు తిరిగి పార్టీలో చేరుకుని విషయం ఇప్పటికే నిర్ణయించబడ్డారు. రావచ్చు.

హైదరాబాదులో ప్రావిడెంటు ఫండ్ కేంద్ర ధర్మకర్తృత్వ మండలి సమావేశమైన సందర్భ... తీయబడిన ఫొటో. కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ పి. వెంకటరెడ్డి సమావేశాన్ని ప్రారంభించారు. మంత్రితోపాటు కేంద్ర ప్రావిడెంటు ఫండ్ కమిషనర్ శ్రీ హాంగ్ జే దోవా... డెప్యూటీ కమిషనరు శ్రీ అబ్బరీ హామీదజ్.గ్ కూడా ఈ ఫొటోలో ఉన్నారు.



రచ్చకెక్కిన పార్టీ సభ్యులకు కోన హెచ్చరిక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, జనవరి 7

ఇందిరా కాంగ్రెస్ సభ్యులు శాసన మండలి ఎన్నికల సందర్భంగా పరస్పర ఆరోపణలతో పత్రికలకు ఎక్కటం తగదని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కోన ప్రభాకరరావు హెచ్చరించారు. ఇలా రచ్చకెక్కటం వల్ల, పార్టీకీ, కందరికీ తీరని నష్టం కలుగుతున్నదనీ, ప్రకటనలు చేసినంత వేగంగా ఆరోపణలన్నీ నిజమనుకోవడానికి వీలులేదనీ ఆయన అన్నారు. ఆరోపణలను బుజువు చేయవలసి వుంటుందన్నారు. ఆరోపణలు చేసే వారిపై చర్య తీసుకోగలమని ఆయన మరోసారి హెచ్చరించారు. పార్టీ సభ్యులు యింతంట ప్రకటనలు చేయరాదన్నారు.

ఢిల్లీలో వర్ధమాన దేశాల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 7

అభివృద్ధి ప్రపంచ దేశాలను దెబ్బ తీస్తున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 22 నుండి మూడు రోజులపాటు ఢిల్లీలో సమావేశం కావలసిందిగా భారత్ 32 వర్ధమాన దేశాలను ఆహ్వానించింది.

ఇలాంటి సంప్రదింపుల అవసరాన్ని వివరిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి ఈ 32 దేశాల ప్రభుత్వాధినేతలకు వ్యక్తిగతంగా లేఖలు వ్రాశారు. విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు ఈ విషయం ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. ఆహ్వానాలు అందుకున్న దేశాలు చాల ఉత్సాహంగా తమ సమ్మతిని తెలియచేశాయని ఆయన అన్నారు.

వ్యవసాయ ధరల కమీషన్ రద్దుకు వ్యవసాయ కాంగ్రెస్ డిమాండ్

భువనేశ్వర్, జనవరి 4:

వ్యవసాయ ధరల కమీషన్‌ను రద్దు చేయాలని ఇక్కడ సమావేశమైన నూతన వ్యవసాయ కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డించింది.

ఆహార ధాన్యాల సేకరణ ధరలను నిర్ణయించే నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఈ కమీషన్ రైతులోకానికి తీరని అన్యాయం చేస్తున్నదని వ్యవసాయ కాంగ్రెస్ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. ఒక తీర్మానంలో పేర్కొన్నది.

రైతుల అభిప్రాయాలను గౌరవించటానికి తగు ఏర్పాట్లు గల ఒక సరికొత్త పద్ధతి ద్వారా ధరలను నిర్ణయించాలనీ, అభివృద్ధి చెందిన దేశాలలో అనుసరిస్తున్న పద్ధతి వంటి పద్ధతిని యిందు నిమిత్తం అవలంబించాలనీ ఈ తీర్మానం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ స్వామినాథన్ మహాసభకు అధ్యక్షత వహించారు.

దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ రైతులలో పెరుగుతున్న అసంతృప్తి ఏడు మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది. వ్యవసాయ ధరల కమీషన్ సిఫార్సులపై రైతులకు ఎంతమాత్రం ప్రతిపత్తి దాయకంగాని ధరలను నిరర్థక పద్ధతిలో ప్రభుత్వం నిర్ణయించటమే ఈ అసంతృప్తికి కారణమని ఈ తీర్మానం పేర్కొన్నది.

వ్యవసాయోత్పత్తులు మార్కెటింగ్‌కు దేశంలో యిప్పుడున్న సదుపాయాలపట్ల మహాసభ తన అసంతృప్తిని వ్యక్తం చేసింది. దేశంలోని వ్యవసాయపు అవసరాలకుయిచ్చు సబ్సిడీ మార్కెటింగ్ ఏజన్సీల పనితనపు అభిప్రాయపడింది.

తెన్నేటికి రాష్ట్రపతి నివాళులు: కాంస్యవిగ్రహం ఆవిష్కరణ

విశాఖపట్నం, జనవరి 7:

ఇక్కడి జగదాంబ ట్రాఫిక్ జంక్షన్ వద్ద ప్రముఖ స్వాతంత్ర్య యోధులు, పండితులు, అంధ్ర కీ. శే. తెన్నేటి విశ్వనాథం విలువేసిన కాంస్య విగ్రహాన్ని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సరువారం సాయంత్రం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. విశ్వనాథం చేసిన సేవలను ప్రస్తుతిస్తూ 45 సంవత్సరాలుగా ఆయనతో తమకు ఉన్న సన్నిహిత సంబంధాన్ని రాష్ట్రపతి వివరించారు. శ్రీ కె. టంగుటూరి ప్రకాశం, తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి రోజులను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. జైలులో ఉండగా "బాగవతం" పై చర్చలద్వారా డా. విశ్వనాథం తమందరికీ సత్సంగం కలిపించుకుంటూ వారన్నారు.

డా. సత్యనారాయణ, డా. విశ్వనాథం శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ టంగుటూరి ప్రకాశంలతో కలిసి కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిపిన పోరాటాన్ని వివరించారు. రాష్ట్రం నుండి తాలూకా స్థాయి వరకు ఉన్నతాధికారులు దర్బారులను తీర్చి ప్రజల మెప్పు వివాలి. ప్రజలు పుట ఈ దర్బారు అంటువరవాత అదితర విషయాలను చూడటం జరుగుతుంది.

త్రిను ప్రచురించబడలచడం మంచిదే నంటూ, మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ జీవిత చరిత్ర అనే పుస్తకాలలో ఎందరం చదువుతున్నాం అని ప్రశ్నించారు.

నగర పౌరుల సంఘం చేసిన సన్మానంలో విశాఖ నగరాభివృద్ధికి కేంద్రం గ్రాంటు ఇప్పించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావించి తాము రాయాంగురుపైన అతి త్వరలో మాత్రమేనని తమకు ప్రభుత్వం పంపిన పత్రాలపై సంతకం చేయవలసి చేయగల మన్నారు. నగర పౌరుల సంఘం విజ్ఞప్తిని అందుకు సంబంధించిన మంత్రులకు పంపుతామన్నారు.

నగర మేయరు శ్రీ ఎస్. ఎస్. ఎల్. రెడ్డి రాష్ట్రపతికి సమర్పించిన సన్మాన పత్రంలో ఉక్కు కర్మాగారం, ఇతర పరిశ్రమల వల్ల విశాఖపట్నం వేగంగా పెరిగి పోతోందని అన్నారు. పౌరులకు సమస్యలు తలెత్తకుండా చూచి నీటి సరఫరా చేయవలసి ఉందన్నారు. నగరానికి ఈ పారిశ్రామికరీతిన దాటికి నేల్పడం మంచి రు. 10 వేలు గ్రాంటుగా ఇప్పించమని కోరారు. ఉక్కు కర్మాగారం వల్ల నిర్వాసితులైన వారికి స్థావరాలు ఉక్కు కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పటంలో ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ఆయన కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పైడిశెట్టి నాయుడు మాట్లాడుతూ విగ్రహ నిర్మాణానికి రు. 50 వేలు విరాళం ఇచ్చిన గుడ పాల! సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు. జగదాంబ జంక్షన్‌ను "తెన్నేటి స్క్వేర్"గా పేరు మార్చాలని కోరారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి, ఎం. ఎస్. ప్రకాశరావు సంఘాధ్యక్షుడు అయిన శ్రీ ఆవుల సాంబశివరావు స్వాగతోపన్యాసం చేస్తూ, డా. విశ్వనాథం జీవిత చరిత్రను ప్రచురించే పనిని తమ సంఘం చేపట్టిందని, ఒకటి రెండు నెలల్లో అది పూర్తి కాగలదని చెప్పారు.

ప్రేక్షకులలో శ్రీ రెడ్డి కాంతారావు విగ్రహ నిర్మాణానికి తమ్మి శ్రీ రాజారావు దాగ్ను [మదరాసు] కు సత్కరించారు.

ఉక్కు ఫ్యాక్టరీకి శ్రీ తెన్నేటి విశ్వనాథం పేరు పెట్టమని కేంద్రానికి సూచించవలసిన రాష్ట్రపతికి శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ పైడిశెట్టి నాయుడు, విజ్ఞప్తి చేశారు.

డా. విశ్వనాథం ఈ ఉక్కు కర్మాగారం కోసం ఎంతో కృషి చేశారని, అందువల్ల ఆయన పేరు దానికి పెట్టితే, బాగుంటుంది అన్నారు. ఈ ఉక్కు ఫ్యాక్టరీకోసం ఏర్పాటుచేసిన కేంద్ర కమిటీ ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నం లోనే ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

రాష్ట్రపతి విమానంలో ఇక్కడికి వచ్చినప్పుడు నివాస ప్రాంగణంలో ఆయనకు ఘనమైన స్వాగతం పలికారు. మంత్రులు శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ ఘట్టంశ్రీరామమూర్తి, శ్రీ ఆర్వీ. దాస్, ఇతర అధికారులు అధికారులు ఆయనకు స్వాగతం చెప్పిన వారిలోఉన్నారు. శ్రీ రెడ్డి శుక్రవారం తిరిగి ఐదులుదేరి వెడతారు.

సత్తార్ ఎన్నిక

ఢాకా, జనవరి 7

బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ అబ్దుస్ సత్తార్ పాలక పక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ అధ్యక్షునిగా పోటీ లేకుండా ఎన్నికైనట్టు ప్రకటించబడింది.

కలైడోస్కోప్

డాక్టరీగారు నన్ను వేళకు లోపలెయ్యమన్నారు—అందుచేత నా ఉపన్యాసాన్ని ఇంతటితో ముగిస్తున్నాను!

పి. ఎస్. పై హెచ్చు పడ్డికి సిఫారసు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 4:

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ పై చెల్లించే వడ్డీని 8.75 శాతానికి పెంచాలని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ కేంద్ర ధర్మకర్తృత్వ మండలి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మండలి సమావేశం గురువారం ఇక్కడ సంస్థ అధ్యక్షుడు కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ పులి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది.

శ్రీ వెంకటరెడ్డి సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, వివిధ పరిశ్రమల సంస్థల్లో పని చేసే ప్రావిడెంట్ ఫండ్ పథకం కింద కలకు వచ్చే ఉద్యోగుల కార్మికుల తమ పిల్లల వివాహాల కోసం సమాజ పర్యాయాలు ఋణం తీసుకోడానికి అనుమతించరాని కూడా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెల్పారు.

వార్షిక ప్రకటనలు తయారు చేయడంలోనూ, చెల్లింపులు యివ్వడంలోనూ, బదాయిలు రాయిట్టడంలోనూ తమ ప్రాంతం ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం గణనీయమైన ప్రగతిని సాధించిందని శ్రీ వెంకటరెడ్డి అన్నారు.

సి. ఎస్. పై వడ్డీ 1981—82లో 8.2 శాతంనుండి 8.5 శాతానికి పెంచబడిందని, 82—83 సంవత్సరంలో ప్రావిడెంట్ ఫండ్ పథకం కింద వడ్డీ 8.45 శాతానికి పెంచవలసిందిగా సిఫార్సు చేయబడ్డాయని మంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో 106 228 సంస్థలకు చెందిన 1.4 కోట్ల ఉద్యోగులు కార్మికులకు పి. ఎస్. పథకం అమలు జరుగుతోందని శ్రీ వెంకటరెడ్డి పేర్కొన్నారు.

పి. ఎస్. ధర్మకర్తృత్వ మండలి 72... కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి... సంస్థ, ఇంకా రూ 20 కోట్ల లోటుతో నడుస్తున్నదని అన్నారు. పి... నిధులు— జనరేటర్ పూర్తిగా... సంస్థలకు ప్రోత్సాహాన్ని చేయడం నిబంధనలు సడలించడానికి కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు శ్రీ వెంకటరెడ్డి తెలిపారు.

విబంధ విదానమే ఉత్తమం

న్యూఢిల్లీ, జనవరి 7:

భారత్‌అనుసరిస్తున్న అతీత విదేశాంగ విధానం పుత్రమమైనదనీ, తాత్కాలికప్రయోజనాలకోసం దేశపు ఎప్పుడూ ప్రయత్నించబడదని, ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

నేటి ఉదయం తమను కలుసుకున్న 19మంది ఇండియన్ ఫారిన్ సర్వీస్ ప్రొబేషనర్లను సంబోధించి, మాట్లాడుతూ, భారత్ రష్యాలపై మొగ్గు చూపుతున్నదనికొందరు ఆరోపిస్తున్నారని అంటే మనకు అవసరమైనప్పుడు దల్లా రష్యా భారత్‌కు అండగా నిలిచిందని ప్రధాని అన్నారు. ప్రపంచం కూడా రష్యా సదా వర్ధమాన దేశాలకు అండగా నిలిస్తోందని— అభివృద్ధి విషయాలపై పాశ్చాత్య దేశాలు సమైక్యంగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు.

భారత, రష్యా మధ్య పెరుగుతున్న వాణిజ్య సంబంధాలను ప్రస్తావించి, రష్యా చెలాయిస్తున్న వాణిజ్య పరతులు భారత్‌కు చాలా అనుకూలంగా వున్నాయని శ్రీమతి గాంధి అన్నారు.

అయినా ఇతర దేశాలతో మాదా వాణిజ్యం పెంపొందించుకోడానికి భారత్ యత్నిస్తోందని, అందుకు కొన్ని చర్యలు తీసుకున్నామని ఆమె చెప్పారు. అన్నింటికీ ఒకే దేశంపై ఆధారపడటం మంచిది కాదనే విషయం ప్రభుత్వానికి తెలుసునని ఆమె అన్నారు.

మన విజయాలను పాలించే శక్తి స్థైర్యతులను భారత్‌కు వున్నాయి. మన శక్తి స్థైర్యతులను మనమే వినియోగించుకోవాలి అని ఆమె అన్నారు. పరాయి దేశం పట్టిస్తుంది కావడం ఏదేశానికైనప్పటికీ మనకు విస్తృతంగా వున్న శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకొనకపోవడం చూస్తే తరచూ ఆగ్రహం కలిగుతుందని ఆమె అన్నారు.

అధికార మనస్తత్వాన్ని పెంచుకోవద్దని ఆమె ఫారెన్ సర్వీస్ ప్రొబేషనర్లకు సలహా ఇచ్చారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయమని ఆమె వారినికోరారు. సర్వీసులో ఉన్నంత కాలం ఉత్సాహంతో పని చేయండని సలహా ఇచ్చారు.

ఏ దేశంలో పని చేయమని పంపిస్తే ఆ దేశం గురించి బాగా లోతుగా తెలుసుకోడానికి యత్నించమని వారిని కోరారు.

మనం అనుసరించిన, అనుసరిస్తున్న విధానాలు చాలా వరకు సరైనవనీ దీర్ఘకాలం పాటు బుజువుతున్నాయనీ, అయితే ఈ విషయాన్ని ఎవరూ అంత వివరంగా చెప్పడం లేదని అన్నారు. కీ. శే. శ్రీ వి. కె. కృష్ణ మేనన్ అలి చేయగలిగారన్నారు.

దేశంలో ఉన్న రాజకీయ సన్నిహితి గురించి ప్రస్తావించి మనది బలమైన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అన్నారు. దీనిలో అభిప్రాయ భేదాలకు అవకాశం ఉందని, అయితే దేశం తమ పని వాటాన్లాడేటప్పుడు జాతీయప్రయోజనాన్ని దృష్టిలో ఉండుకోవాలని ఆమె అన్నారు.

మన విజయాలను పాలించే శక్తి స్థైర్యతులను భారత్‌కు వున్నాయి. మన శక్తి స్థైర్యతులను మనమే వినియోగించుకోవాలి అని ఆమె అన్నారు. పరాయి దేశం పట్టిస్తుంది కావడం ఏదేశానికైనప్పటికీ మనకు విస్తృతంగా వున్న శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకొనకపోవడం చూస్తే తరచూ ఆగ్రహం కలిగుతుందని ఆమె అన్నారు.

అధికార మనస్తత్వాన్ని పెంచుకోవద్దని ఆమె ఫారెన్ సర్వీస్ ప్రొబేషనర్లకు సలహా ఇచ్చారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయమని ఆమె వారినికోరారు. సర్వీసులో ఉన్నంత కాలం ఉత్సాహంతో పని చేయండని సలహా ఇచ్చారు.

ఏ దేశంలో పని చేయమని పంపిస్తే ఆ దేశం గురించి బాగా లోతుగా తెలుసుకోడానికి యత్నించమని వారిని కోరారు.

మనం అనుసరించిన, అనుసరిస్తున్న విధానాలు చాలా వరకు సరైనవనీ దీర్ఘకాలం పాటు బుజువుతున్నాయనీ, అయితే ఈ విషయాన్ని ఎవరూ అంత వివరంగా చెప్పడం లేదని అన్నారు. కీ. శే. శ్రీ వి. కె. కృష్ణ మేనన్ అలి చేయగలిగారన్నారు.

దేశంలో ఉన్న రాజకీయ సన్నిహితి గురించి ప్రస్తావించి మనది బలమైన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అన్నారు. దీనిలో అభిప్రాయ భేదాలకు అవకాశం ఉందని, అయితే దేశం తమ పని వాటాన్లాడేటప్పుడు జాతీయప్రయోజనాన్ని దృష్టిలో ఉండుకోవాలని ఆమె అన్నారు.

ఆనాటి మంచి దేశంలో ఒక విధమైన మనస్తత్వాలు ఉందని, అనేక రాజకీయ రాజులు పాలించిన కాలంలో మాదా ప్రజలకు దేశంలో వలసవాలలో గల యాత్రలు, దానాలు, పుణ్య స్థలాలను జీవితంలో సారవంతమైన దర్శించాలన్న కోరిక ఉండేది, రామాయణం, మహాభారతాలలో కూడా ఇలా మనస్తత్వ భావం కనిపిస్తుందని ఆమె అన్నారు.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ప్రస్తావించి, చాలా దేశాలలో ఉద్రిక్తతలు కనిపిస్తున్నాయని, ప్రజాస్వామ్య దేశాలలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయని అన్నారు. భారత్ గొప్పతనం విశాల హృదయం అని పెద్ద మనసు గల ప్రజల వల్లనే అనేక మతాలు, సంస్కృతులను ఆదరించి వాటిని జీర్ణించుకోగలిగా మన్నారు.

సంకుచిత మనస్తత్వం ఉన్నవారికి కష్టాలు వస్తూ ఉంటాయని అన్నారు. ధనవంతులు మరింత ధనవంతులం అనరని అంగీకరిస్తూ— ధనిక దేశాలు కూడా అలాగే మరింత ధనవంతులైపోయాయని చెప్పారు. అంత మాత్రాన ఇతర దేశాలు అభివృద్ధి చెందకూడదని అనుకోకూడదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎవరూ తమ సంస్కృతిని విడనాడరాదన్నారు.

తమ ప్రభుత్వం అవలంబించిన జీవ సంస్కరణల ఎల్లనే దేశంలో ఉత్పత్తి పెరిగిందని ప్రధాని అన్నారు.

అందరికీ సమానావకాశాలు ఉండాలని, వికలాంగులు పైకి రావడానికి అవసరమన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నులయిన ధనవంతులు కూడా లాభం పొందగలరు. భారతీయ రైతు నిరక్షరాస్యులు, అలాంటి వారికి మంచి పథకం, అవగాహన కల్పించాయన్నారు.

బి. జె. పి. పాదయాత్రలో సభా చేరిక

కరీంనగర్, జనవరి 7:

భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయి దేవరిలోనుండి దాదాపూర్ వరకు చేస్తున్న పాదయాత్ర రెండవ దశలో జనతా పార్టీ నాయకుడు శ్రీ సుధ మండావతోకూడా సభ కలిశారు.

వారిద్దరూ ఇతర అనేక విషయాలకు చెందిన ప్రజలను జాగృతం చేసే ఉద్దేశంతో జరుపుతున్న ఈ పాదయాత్ర నవంబరు అంతిమ దశ జనవరి 9 న ప్రారంభమవుతుంది. సమావేశ ఈ పాదయాత్రలో జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ కాంగ్రెస్ (ఎస్) అధ్యక్షుడు శ్రీ శరద్ పవార్ కూడా శ్రీ వాజపాయితో కలుస్తారు.

శ్రీ వాజపాయి రెండవ దశ పాదయాత్రలో 12 గ్రామాలను సందర్శించి... సమావేశ ప్రజల తమ సమస్యలు వింటారు. తమ అభిప్రాయాలు తెలుపుతారు. వారు తమ సమస్యలు ప్రతి కాలపు రాజకీయ అనుభవాలు మిగిలిన పాదయాత్ర చేస్తారు. తివారీ మంత్రి శ్రీ శరద్ పవార్ పాదయాత్రలో...

అనేకంగా ఉన్నవని అన్నారు. నవరాత్రి లోని ఒక జాతరకాలం చెందిన పాటున్ని అయిన తాని పాదయాత్రలో పాల్గొంటున్నానని వారు పేర్కొన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలకు అన్యాచారాలకు వ్యతిరేకంగా జరిగే అన్ని కార్యక్రమాలలో తాము పార్టీ రాజకీయాల నుండి పైకి వచ్చి అవుక పాల్గొంటామని శ్రీ దండావతే అన్నారు.

శ్రీ దండావతే వెంట శ్రీ కృష్ణకాంత్ మరియు శ్రీ రామదాస్ కూడా ఉన్నారు.

శ్రీ వాజపాయి: నవంబరు 24 గ్రామాలలో పాదయాత్ర పూర్తి చేసిన అనంతరం ఢిల్లీ వెళతారు. వారు తిరిగి... నవ్వు ప్రతి కాలపు రాజకీయ... అనంతరం మిగిలిన పాదయాత్ర చేస్తారు. తివారీ మంత్రి శ్రీ శరద్ పవార్... పాదయాత్రలో...



విజయవాడ
విజయవాడ
గుంటూరు
ఒంగోలు
చిలకలూరిపేట
తెనాలి
నెల్లూరు
నెల్లూరు

ఏరు ఇంజనీరింగ్ ప్రభుత్వం యోచన

(ప్రతినిధి)

బాపట్లు జనవరి 7

వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలను చేపట్టు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చుక్కపల్లి వెంకట్రావు వెల్లడించారు.

ఇతర రాష్ట్రాలలో ఇటువంటి కళాశాలల్లో వివిధ కోర్సుల నిర్వహించబడుతున్నాయని, సాధ్యత ప్రణాళిక ఏవిధంగా ఉన్నది పరిశీలించి ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించేందుకు ఒక సంఘాన్ని నియమించాలను కొంటున్నామని ఆయన చెప్పారు. మంత్రి శ్రీ బాగారెడ్డి వాయుకల్పలో గల సంఘం సభలో ఇటువంటి కళాశాల స్థాపనకై ఇచ్చిన నివేదికను కూడా ప్రభుత్వం పరిశీలనలో తీసుకొంటుందని మంత్రి తెలిపారు.

కోడియస్ సొసైటీ అఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్స్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చిన్న రైతులకు ఇంజనీరింగ్ అవసరాలపై సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు మంత్రి శ్రీ వెంకటరావు అధ్యక్షత వహించారు.

వ్యవసాయంలో పెద్దఎత్తున యంత్రాల వినియోగం చేయవలసిన సమయం వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రైతులకు యంత్ర పరికరాలు ఉత్పత్తి చేయడం, వాటి విడిభాగాలు కూడా అందుబాటులో ఉండాలి. చెప్పారు.

సంజాటీ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే ట్రాక్టర్లను పెద్దఎత్తున ఉపయోగిస్తున్నట్లు ఆయన చెప్పారు. భూమిని, నీటిని సక్రమంగా వినియోగించుకోవడం ముఖ్యమని మంత్రి తెలిపారు.

వ్యవసాయరంగంలో ఆధునాతన ఉత్పత్తి పెరగడం వల్ల మంత్రి తీర్మానిస్తే న్యాయమవుతుందని పెట్టుబడులు పెరిగి పెరుగడం వల్ల ఆందోళన వ్యక్తపరిచారు.

సదస్సును ప్రారంభించిన భారీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ వెంకటరెడ్డి, వ్యవసాయంలో యంత్రాలను ఉపయోగించవలసిన సమయం ఆసన్నమైందని యంత్రాలను ఉపయోగించడం పోతే వ్యవసాయరంగం భవిష్యత్ అంధకారం కాగలదని హెచ్చరించారు.

గత దశాబ్దకాలంగా సాగుభూమి 30 శాతం పెరిగిందని, వ్యవసాయదారుల సంఖ్య కూడా బాగా పెరిగిందని, సాగుకు అనేకనిగా నీటిని వాడుట నుండి లోడడంపై భూగర్భ జలమట్టం తగ్గిపోతోందని, ఈ సమస్యకు పరిష్కారానికి తగ్గ మార్గాలను వ్యవసాయ, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు కనుగొనాలన్నారు. ప్రతి సంవత్సరం రైతుఆదేనిగా వాడుకను లోతు చేసుకొంటూ పోతున్నారని, ఇలా ఎంతకాలం చెయ్యగలరని అడిగారు. ఈ సమస్యకు పరిష్కారమార్గం కనుగొనకపోతే వచ్చే కొద్ది సంవత్సరాలలో బావులన్నీ ఎండిపోగలవని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

సాంకేతికవిద్యాశాఖమంత్రి శ్రీ టి.పాయ శ్రీహరి ప్రధాన ఉపన్యాసం ఇస్తూ, నీటిని సక్రమంగా వినియోగించుకోవలసిన అవసరాన్ని రైతులకు తెలియజెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. నీటి యాజమాన్య పద్ధతులు గూర్చి విదేశాలలో శిక్షణ పొందివచ్చినవారి సేవలను సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నామని మంత్రి సెలవిచ్చారు.

ప్రైవేటు ఇంజనీరింగ్ కిదాశాలల్లో అగ్రికల్చరల్ టెక్నాలజీ కోర్సులను ప్రవేశపెట్టేందుకు సుముఖంగా వస్తే ప్రభుత్వం తప్పకుండా సహకారాలు అందిస్తుందని మంత్రి తెలిపారు.

మేనేజింగ్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.జి. ఎస్. వి. ప్రసాద్, ప్రముఖ వ్యవసాయ దారులు శ్రీ చంద్రశేఖరరావు కూడా ప్రసంగించారు.

ఇన్స్టిట్యూషన్ దేశ ఇంజనీర్స్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ జె.వులుసోత్తం స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ బాగారెడ్డి ప్రత్యేకంగా కనుగ అవిష్కరించారు. మంత్రి శ్రీ పాయ శ్రీహరి మొదటి మెమెంటోలను బహూకరించారు.

ఇండియన్ సొసైటీ అఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ జి. మ రెడ్డి వందనాలు చదివారు. ఉపాధ్యక్షులు శ్రీ వి. సి. ఎస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

ప్రపంచ కప్ హాకీ: భారత్ ఓటమి

బొంబాయి, జనవరి 7 :

నేటి తన అఖరి మ్యాచ్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలో 1-2 గోల్ తేడాతో పరాజయం పొందుతూ ఫైనల్స్ చేరుకొనే అవకాశాన్ని పోగొట్టుకొంది. గోల్—టీలో అదనపు ఆటలలో పాల్గొంటగా ఆస్ట్రేలియా ప్రథమస్థానం, 3 జట్టులో తిని, ఒకటి నష్టపోయి, ఒకటి డ్రా చేసిన నేదర్‌లాండ్స్ 4 పాయింట్లతో ద్వితీయ స్థానాన్ని పొంది సెమీ ఫైనల్స్ చేరుకొన్నాయి.

పూల్—బిలో పకిస్తాన్ జట్టు జట్టు జట్టు ప్రథమ, ద్వితీయ స్థానాలను సంపాదించి సెమీ ఫైనల్స్‌కు చేరుకొన్నాయి.

—జనవరి 10 న జరుగబోయే సెమీ ఫైనల్స్‌లో పకిస్తాన్, నెదర్‌లాండ్స్ తలపడు, ఆస్ట్రేలియా, జపాన్‌తోను పోటీ పడతాయి.

పలిలు- మా వేశాలు

ఇటాలియా బజారులోని ఇండియన్ నేషనల్ అసోసియేషన్ హాలులో సాయంత్రం 5-30 గంటలకు స్థానిక గ్రంథాలయాల శాఖ మంత్రి శ్రీ వి ప్రభాకర నాయుడు పి.రాటి పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. న్యాయవాది శ్రీ గోపాలరావు ఎప్పోటు అధ్యక్షత వహిస్తారు. గ్రంథాలయాల డైరక్టరు శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రసంగిస్తారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 7

హైదరాబాద్ మార్కెట్‌లో నగదు ధరలు ఉన్నాయి.

సమతి	సీ.కి.	రు. 328.00
కొత్త		రు. 245.00
గంపలు	సీ.కి.	రు. 240.00
కొత్త		రు. 205.00
బంగారు సీతా		రు. 335—00
కొత్త		రు. 250.00
ఉపులు (తెల్ల)		రు. 240.00
పచ్చ		రు. 150.00
పొట్టకక్క పొట్టలు		రు. 146.00
గోధుమ		రు. 131.00
పప్పులు		రు. 132.00
శనగ అపి		
పచ్చి		రు. 275.00
పల్లీ		రు. 250.00
కందులు		రు. 340.00
మినుములు		రు. 150.00
నువులు		రు. 325.00
ఆముదాలు		రు. 300.00
పత్తి		రు. 705.00
పత్తి మేలురకం		రు. 800.00
పసుపుకొమ్ములపొ		రు. 285.00
ఉల్లిపాయలు		రు. 100.00
ధనియాలు		రు. 520.00
మిరపకాయ		రు. 840.00
బెల్లం	ఆనకాపల్లి రకం	రు. 282.00
	నిజామాబాద్ రకం	రు. 200.00

కూరగాయలు పది కిలోల ధర—

బీన్స్		రు. 3.50
బెండకాయలు		రు. 28.50
వంకాయలు		రు. 7.00
పచ్చిమిర్చి		రు. 13.50
పాప్పాయి		
తలకోడ్డు		రు. 11.00
టమాటాలు		రు. 6.00
గుండకాయలు		రు. 21.00
వంకాయలు		రు. 8.00
పచ్చిమిర్చి		రు. 11.00
మీరాలం మండి—		
బంగాళదుంప		రు. 12.00
టమాటాలు		రు. 6.00
గుండకాయలు		రు. 20.00
వంకాయలు		రు. 8.00
పచ్చిమిర్చి		రు. 14.00
సర్జాపురార్కెట్‌లో ధరలు —		
ఆరటిపండు పచ్చటి	డజ	రు. 20.00
బత్తాయి		రు. 36.00
నకులలు		రు. 40.00
టమాటాలు 100 కి		రు. 20.00
కిలో 100 గ్రాములు		
టీసీయస్		రు. 116.00
కమలా		రు. 65.00
అరాఫాత్ షాహీ	కి.జి.	రు. 5.00
పిల్లలు	జత	రు. 7.00

వెండి, బంగారు ధరలు

బొంబాయి జనవరి 7

వెండి ప్రస్తుతధర		రు. 2600.00
నగిషీ ధర		రు. 2595.00
స్టాండర్డ్ బంగారు ధర		రు. 1740.00
నగిషీ ధర		రు. 1730.00
22 కారట్ల బంగారు		
ప్రారంభ ధర		రు. 1586.00
నగిషీ ధర		రు. 1595.00

"గ్రామం, జిల్లా స్థాయిలో ధాన్యం గోడౌన్లు"

బెంగుళూరు, జనవరి 7:

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితి నివారించడానికి ధాన్యం నిల్వకు గ్రామీణ ప్రదేశాలలో ఒకటి లేదా అంతకు మించి గిడ్డంగులు ఏర్పాటు చేయాలని ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ ఎం. ఎస్. స్వామినాథన్ సూచించారు. గ్రామ స్థాయిలో జిల్లా స్థాయిలో కూడా ధాన్యం నిల్వకు గిడ్డంగులు నెలకొల్పాలని ఆయన కోరారు.

ప్రభుత్వరంగ సంస్థలకు స్వయం నిర్ణయాధికారం: రాష్ట్రపతి

రూర్కెలా, జనవరి 7

ప్రభుత్వరంగసంస్థలకు న్యాయమైన మేరకు స్వయం నిర్ణయాధికారం నివ్వాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సూచించారు.

శిక్షణ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన రెండవ విద్యుత్ కేంద్రాన్ని శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నారు.

"ప్రభుత్వరంగసంస్థలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించి బడిపనులను అధ్యయనాలను నిర్ణయించి బడిపనులను ఈసంస్థలనిర్వహణ విధులలో మేనేజర్లే నిర్ణయాధికారులు సమేతులకన్నా మేనేజర్లు న్యాయాధికారులు. తమ పెనుకవుండి ఎగ్జిక్యూటివ్‌లను పనిచేస్తున్నారని మేనేజర్లు తెలుసుకున్నప్పుడు వారు స్థైర్యం కోల్పోవచ్చు అసంతృప్తి చెందవచ్చు.

ప్రభుత్వరంగసంస్థల యాజమాన్యానికి సంబంధించిన ఉన్నత పదవులకు అభ్యర్థులను చాలా జాగ్రత్తగా ఎంపిక చేయాలి. శక్తిసామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలు గల వ్యక్తులే ఆ పదవులను నిర్వహించాలి. మేనేజర్లను ఎంపికచేసినవారు వాళ్ళ వారికి స్వేచ్ఛ ఇవ్వాలి. ఉన్నత స్థాయిలో ఉన్నతి సాధించుటకు ఉద్యోగులను ప్రోత్సహించి నిర్ణయాలను అమలుపరిచే బాధ్యతను వారికి అప్పగించాలి. నిలుగా నిర్ణయాలను వారికి నమ్మకం కలిగించాలి. వారికి పదవీ భద్రత కలుగుతుందనే భావన కలిగించాలి.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల మేనేజర్లు లక్షమందికి పైగా వున్నారు. వారి అనుభవాన్ని పని విధానంలో వారికిగల నైపుణ్యాన్ను సద్వినియోగం చేసుకోవాలి వారికి తగిన ప్రోత్సాహమిస్తే వారు అర్థికవ్యవస్థ అభివృద్ధికి పాటుపడి సాధించగలరు. 1977—78 నుండి నష్టాలు వచ్చిన ప్రభుత్వరంగ సంస్థలు 1981—82 ప్రథమార్థం నుండి లాభాలు పన్నులు చెల్లించడం కారణంతో సంతోషించగావుంది. లాభాల విషయంలోనే గాకుండా పన్నూత్పత్తి విషయంలోను వాటి ప్రమాణాల విషయంలోనూ మెరుగుదల కనిపిస్తూవుంది.

1981-82 ప్రథమార్థంలో ఉక్కు దిమ్మల ఉత్పత్తి 21.4 శాతం పెరగడం యోగ్యమైన ఉక్కు ఉత్పత్తి 32.4 శాతం పెరిగింది. ఇందుకు ఉక్కుశాఖ మంత్రి అభినందనీయులు. దేశాభివృద్ధి సాధన ప్రభుత్వ రంగ సంస్థలపై ఆధార పడివుందని మేనేజర్లు తెలుసుకోవాలి. ప్రభుత్వ రంగ సంస్థల మేనేజర్లు, ఉద్యోగులు ముందున్న సవాళ్లను ఎదుర్కోవాలి. అవకాశాలను వినియోగించుకోవాలి.

రు. 80 కోట్లతో నిర్మించే ఈ విద్యుత్ కేంద్రం 120 మె. వా. విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తుంది. ఒక్కొక్కటి 60 మె. వా. విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు యూనిట్లు ఈ కేంద్రంలో వుంటాయి.

మహారాష్ట్ర ఎం. పి. ల రహస్య సమావేశం: ప్రధానికి నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 7 :

ఇటీవల బొంబాయిలో నిర్వహించబడిన కాంగ్రెస్ (ఐ) ఎం. పి.ల సమావేశం కన్వీనరు శ్రీ ఏ. టి. పాటిల్, శ్రీమతి ప్రమీలా చవాన్ ఈరోజు ఉదయం ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకుని సమావేశం జరిపిన చర్చలపై ఆమెకు ఒక నివేదికను సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల అమలులో ఎం. పి.లు పాల్గొనడం గురించి సమావేశంలో ఆమోదింపబడిన ఒక తీర్మానం ప్రతి కూడా ప్రధానికి అందివేయబడింది.

ఈ తీర్మానంలోని విషయాలను గోప్యంగా ఉంచాలని, వాటిని ఒక్క శ్రీమతి గాంధికి మాత్రమే చెప్పాలని సమావేశంలో తీర్మానింపబడినట్లు శ్రీ పాటిల్ తెల్పారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ.ఆర్. అంతూలే, సి. పి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ గుండూరావు పాటిల్‌కు కూడా వాటిని పైట పెట్టబడిన ఆయన చెప్పారు.

ప్రధాని తమతో అత్యంత ఆదరంగా మాట్లాడారని, ఎవరి అమ్మ పట్ల ఎటువంటి ఆగ్రహాన్ని ప్రదర్శించలేదని శ్రీ పాటిల్ శ్రీమతి చవాన్ తెలియచేశారు. "అమె మా నాయకురాలు. నాయకులు అనుచరుల పట్ల ఎటువంటి ఆదరాన్ని చూపుతారో అటువంటి ఆదరాన్నే ఆమె మాపట్ల చూపారు' అనివారు చెప్పారు.

అధ్యక్షుడు ఏ. బి. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ వసంతదాదాపాటిల్ ప్రధానితో సమావేశమయ్యారు. అయన విజ్ఞప్తి కూడా అమెను కలుసుకున్నారు. శ్రీ వసంతదాదా పాటిల్ బొంబాయి సమావేశంలో పాల్గొన్నారు.

బొంబాయి సమావేశం వార్తాపత్రికలలో వెలువడటంతో ఒక వర్గం లేదా బృందం యొక్క సమావేశం కాదని, అది మహారాష్ట్రకు చెందిన కాంగ్రెస్ (ఐ) ఎం. పి.ల సంఘం తాలూకు మామూలు సమావేశమని శ్రీ పాటిల్ తెలియచేశారు.

సమావేశానికి న్యూఢిల్లీలోని కాంగ్రెస్ (ఐ) పార్లమెంటు పార్టీ కార్యాలయం ఆహ్వానాలు పంపించినదని, పార్టీ విజ్ఞప్తిని కనుగుణంగానే బొంబాయిలో సమావేశం జరుపబడిందని తెల్పారు.

మహారాష్ట్రలో ప్రతిపక్షాల బెంద సమావేశం ఏప్రిల్‌లో ఒక అంశమని, ఈ అంశంపై సమావేశం నిర్వహించిన అభిప్రాయాలకు బాగా ప్రచారం లభించిందని కూడా ఆయన చెప్పారు.

సమావేశంలో జరిగినదంతా పూర్తిగా పార్టీ అంతర్గత వ్యవహారమని శ్రీ పాటిల్ తెల్పారు. "మా నాయకురాలు శ్రీమతి గాంధి పట్ల మాకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది. మేము వత్తిడి చేయరాదని ఎం. పి.లందరం తీర్మానించింది. ఆమె ఎటువంటి నిర్ణయం తీసుకున్నా, ప్రమోక్షణకల పైనికల మాదిరిగా దానిని మేమందరమూ సమర్థిస్తాం అమోదిస్తాం అని ఆయన తెల్పారు.

శ్రీ అంతూలే స్వయందంగా పదవినుండి దిగిపోవాలంటూ శ్రీ జాయవంతరావు దోత్రే చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

ఆర్.టి.సి. సిబ్బంది సమ్మె నోటీసు

హైదరాబాద్, జనవరి 7 :

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల యూనియన్‌లు మూడు యాజమాన్యానికి సమ్మె నోటీసులు అందజేశాయి.

అంతకుముందు జరిగిన కార్మికుల సమ్మెలో ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. పి. రంగారావు, సిబ్బంది, కార్మికుల సంఘాల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. చిన్నప్పరెడ్డి, కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సి. రంగారావు ప్రసంగించారు. ఈ రోజు జరిగే భారత్ బంద్‌లో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా వారు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఇంత్రులఇంగ్లీషుప్రసంగాలు: రైతులకు నిరాకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7:

రాష్ట్రంలో అధికారభాష గాతెలుగును పరిపాలనలో ఉపయోగించాలని ప్రభుత్వం ఒకవైపు చెబుతూనే మరోవైపు అధికారులు, అనధికారులు ఆంగ్లభాషపై వ్యామోహం వదులుకోలేక పోవడంవల్ల ఒక సభలో కొందరు సభికులు యోచనలోపడ్డారు.

ఇండియన్ సొసైటీ అఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్స్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్, రాష్ట్ర శాఖల రాష్ట్రంలో చిన్నరైతులకు ఇంజనీరింగ్ అవసరాలు అనే అంశంపై సోమవారం కైరతాబాద్‌లోని విద్యుత్ భవన్‌లో సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సు కోసం పాలుత్‌నగర్, ఇంపాక్ట్ పరిసర గ్రామాలనుండి అధికంగా 30 మంది రైతులను వెంటనే వచ్చారు.

సదస్సును ప్రారంభించవలసిన ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య, ప్రదర్శనను ప్రారంభించవలసిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. ప్రభాకరరావు, సంకాపదస్సులో పాల్గొనవలసిన మంత్రులు శ్రీయుతులు ఆశీం సీరిపు, ప్రభాకర్ రెడ్డి, పోజరు కాలేదు.

సమావేశం ఆలస్యంగా ప్రారంభమైంది. సదస్సును ప్రారంభించిన భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి, అధ్యక్షత వహించిన వ్యవసాయశాఖమంత్రి శ్రీ చుక్కపల్లి వెంకట్రావు ఆంగ్లంలోనే ప్రసంగించారు. ప్రధాన ఉపన్యాసాన్ని సాంకేతిక విద్యాశాఖమంత్రి శ్రీ టి. పాయ శ్రీహరి ఆంగ్లంలో చదివి అనంతరం కొన్నిసార్లు తెలుగులో మాట్లాడారు. ఒకసారి శ్రీ చంద్రశేఖర్ తెలుగులో ఉపన్యసించారు. మిగతా వారంతా ఇంగ్లీషులోనే మాట్లాడారు.

సుమారు గంటన్నర సేపు జరిగిన ఈ సమావేశంలో ఉపన్యాసాలు అర్థంగాక ఇబ్బంది తీసుకులోబడిన రైతులు ఏమీ తోచని అయోమయస్థితిలో పడ్డారు. కొందరు కుర్చీలలో కునికి పాట్లు పడ్డారు.

జగపతిరావు ఆరోపణలు: పరిషత్ అధ్యక్షుని ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4

కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ కె. ఆర్. గోపాలరావు దిటమికి, ఎ. ఐ. సి. సి. (ఆ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణరావు కారణమని కాంగ్రెస్ (ఐ) నుండి బహిష్కరింపబడిన శ్రీ వి. జగపతిరావు చేసిన ఆరోపణను, ఆ జిల్లా పరిషత్ అధ్యక్షుడు నితో పాటు మరికొంతమంది గురువారం ఇక్కడ ఖండించారు.

కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. కిషన్‌రావు, జిల్లాకు చెందిన మంత్రి శ్రీ వి. వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. జగన్మోహన్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ వి. రాజేశ్వరరావు, శ్రీయుతులు బి. తిరుపతి (ఎం. ఎల్. ఏ.), శ్రీ డి. వెంకట్రావు (ఎం. ఎల్. ఏ.) సమితుల అధ్యక్షులు శ్రీయుతులు మక్కంటిరెడ్డి (పెద్దపల్లి), ఆర్. సాంబారావు (వేములవాడ), వెంకటరెడ్డి (సిరిసిల్ల) జువల్‌రెడ్డి (సుల్తానాబాద్) కిషన్‌రావు (మెట్‌పల్లి) జె. రత్నాకరరావు (జగిత్యాల) బి. సంధుకర ప్రకటనలో శ్రీ జగపతిరావు ఆరోపణలను ఖండించారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరిపిన శ్రీ జగపతిరావును కాంగ్రెస్ (ఐ) నుండి బహిష్కరించడం సమంజసమైన చర్య అని వారు ఆ సందర్భంగా ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీలోని కొందరు వెన్నుపోటు పొడవడంవల్లనే ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కిషన్‌రావు విలేకరులతో అన్నారు. కనీస ప్రాతినిధికపై పోటీ జరగలేదని, పంచాయితీ సమితి అధ్యక్షులు ఏడుగురు రెడ్డి కులస్థులుకాగా ఆరుగురు అభ్యర్థులకు మద్దతు కాం. అభ్యర్థి పక్షాన పని చేశారని శ్రీ కిషన్‌రావు వివరించారు. కరీంనగర్ జిల్లాలో ప్రతిపక్షాలు బలం నామమాత్రమైనా ఇం. కాం.లో వెన్నుపోటువల్ల పార్టీ అభ్యర్థి వోడిపోయారని ఆయన చెప్పారు. శ్రీ జి.ఆర్. గోపాలరావును అందరిలో సంప్రదించిన పిదప అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు శ్రీ కిషన్‌రావు పేర్కొన్నారు.

కర్నాటకకు వడ్లు అక్రమ రవాణా: ఐదుగురి అరెస్టు

(వ్యక్తిగత విలేకరి)

కర్నూలు, జనవరి 4

అదోని తాలూకా పెద్దహరివనం దగ్గర కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్న 96 సంచుల వడ్లను 5 గురు వ్యక్తులను లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యక్తులను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పౌర సరఫరా శాఖ విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. శేషాద్రిరెడ్డి తెలిపారు.

కర్నూలులో కూడా సుంకు పెరుపుదాడి జరిపి రామిరెడ్డి అనేవ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు పంపారు. అతను పరిశ్రమలు పై సిమెంటు తీసుకొని దానిని బ్లాకులో సంచి ఒకటికి రు. 50 లకు అమ్ముచుండగా ఆ 50 సంచులు సిమెంటును కూడా స్వాధీనం చేసుకొన్నామని శ్రీ శేషాద్రిరెడ్డి తెలిపారు.

దొంగతనానికి పాల్పడ్డ టి. టి. డి ఉద్యోగి సస్పెన్షన్

తిరుపతి, జనవరి 7

తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగి భక్తులు సమర్పించిన లాకర్లు పరిశీలించే సిబ్బందికి చెందిన అభ్యర్థి వాటుగా వాల్యూస్ నోట్ రూపాయలు 23 గ్రాములు బంగారం తీసుకు పోతుండగా పట్టుబడ్డారు.

టి. టి. డి. నిధి విభాగం కాపలాదారు ఒకరను అతనిని పట్టుకోగా వందరూపాయల నోట్లలో రు. 4000 లాకర్లు, 23 గ్రాములు బరువు గల రెండు బంగారు గొలుసు బయటపడ్డాయి. అ కాపలాదారునికి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి రు. 100 బహుమానంగా ఇచ్చారు. అప్పుడ్యాను సస్పెండ్ చేసి పోలీసులకు అప్పగించారు.

ఆర్థిక పారిశ్రామిక ప్రగతికి ఐ. ఎం. ఎఫ్. ఋణం వినియోగం

న్యూఢిల్లీ, జనవరి 7

భారత్ తీసుకున్న ఐ. ఎం. ఎఫ్. ఋణం ఆర్థిక పారిశ్రామికాభివృద్ధికి ఉపయోగింపబడుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెల్పారు.

దేశం అభివృద్ధి సాధించడంలో ఇతర దేశాలు త్వరలోగేట్ ఆర్థికాభివృద్ధిని సాధించడానికి పాటుపడేందుకు సానుకూల అనువైన స్థితిలో ఉంటుందనిఆమె బుధవారం ఉదయం తమను కలుసుకున్న 1982 ప్రపంచ మార్కెటింగ్ కాంగ్రెస్ డెలిగేట్సు బృందంతో మాట్లాడుతూ తెల్పారు.

సమావేశం వివిధ దేశాలమధ్య ఉన్న ఆర్థిక పారిశ్రామిక అసమానతలను తొలగించే పద్ధతులు మార్గాలను గురించి సభ్యులు చర్చించినట్లు ఒకరుతెల్పగా దూరదర్శన్ సంతోషిస్తున్నదని, శ్రీమతి గాంధి తెల్పారు.

7వ తరగతి కామన్ పరీక్షలు వాయిదా

హైదరాబాద్, జనవరి 7

7వ తరగతి కామన్ పరీక్షల్ని మార్చి 12వ తేది నుండి ఏప్రిల్ 15వ తేదికి వాయిదా వేయడంపట్ల ప్రయివేటు రెగ్యులర్ విద్యార్థులపరీక్షకు కష్టపడుతుంగడువు శనివారం 30వ తేదీనరకు రు. 2 అపరాధ సుంకంతో పొడిగించబడింది.

సిరియా ప్రధానితో జక్కర్ చర్చలు

డమాస్కస్, జనవరి 7

లోక్‌సభ సభాపతి శ్రీ బలరామ్ జాఖర్ సిరియా ప్రధాని (ఆ అబ్దుల్ రవూఫ్‌ను కలుసుకున్నారు.

ఉభయదేశాల మధ్య ఆర్థిక, సామాజిక రంగాలలో సహకారాభివృద్ధిని గురించి వారిరువురు చర్చించినట్లు తెలిసింది.

బోంబాయి, జనవరి 7

ఇక్కడ నిన్న సమ్మె జరిపిన జవుళిపనివారికులు, సమ్మె విరమించి నేడు పనులకు హాజరయ్యారు.

ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ ఆంక్షలకు సిరియా డిమాండ్

న్యూయార్క్— జనవరి 7

ఇజ్రాయెల్ పై వాణిజ్య పరంగా, సైనికపరంగా అంతర్జాతీయ ఆంక్షలు విధించాలని సిరియా ప్రతినిధి అన్నారు. ఇజ్రాయెల్ పై ఆంక్షలను వ్యతిరేకిస్తున్న పాశ్చాత్య దేశాల ప్రతినిధులు నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్య చేశారు.

భద్రతామండలి గతనెల 17వ తేదీన ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో తీవ్ర పదజాలం ఏదీ లేదు. ఇజ్రాయెల్ చర్యలను ఈ తీర్మానంలో నేరుగా ఖండించలేదు. ఇజ్రాయెల్ కు మిత్రదేశమైన అమెరికా కూడా ఈ తీర్మానాన్ని ఆమోదించింది.

సాధారణ పరిస్థితి నెలకొల్పడం, ప్రాంతములో శాశ్వత శాంతి— అనే పదాలు ఇజ్రాయెల్ వినియోగ స్తున్నదని, ఈ భాషలో సాధారణ పరిస్థితి అంటే పరాయి ప్రాంతాల ఆక్రమణను అని శాంతి అంటే అరబ్‌దేశాలు తమ ఆజ్ఞలకు లోబడి వుండటం అని సిరియా ప్రతినిధి తమ ప్రసంగంలో వివరించారు.

భద్రతామండలి తన బాధ్యతలను నిర్వర్తించకపోతే దురాక్రమణకు తగిన సమాధానం చెప్పే హక్కును సిరియా వినియోగించుకుంటుందని ఆయన హెచ్చరించారు.

ఇజ్రాయెల్ పై ఆంక్షలు కోరే తన తీర్మానాన్ని అమెరికా వీటో చేస్తే, అవకాశముంటే తప్పనిసరి. తీర్మానంపై వోటింగ్‌కు ఎట్టుపడబోమని, తమ విదేశాంగ విమానాన్ని అమెరికన్ వీటో మారేదని సిరియా ప్రతినిధి అన్నారు.

విద్యార్థుల ఆందోళన హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 7

తమ కోర్కెల పరిష్కారానికై జనవరి మూడవ వారంలో ఆందోళన ప్రారంభించనున్నామని పంటనగరాల వివిధ కళాశాల విద్యార్థి సంఘాలు నిర్ణయించుకున్నాయి.

జంటనగరాలకు రెండు వేల అదనపు సీట్లు మంజూరు చేయాలనీ, ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు వెయ్యి సీట్లను మంజూరు చేయాలనీ, మహిళ తరగతుల విద్యార్థులకు సమాంతరంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మెస్ చార్జీలను ఇచ్చేవిధంగా ఉపకారవేతనాలు ఇవ్వాలనీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కంకణం కట్టుకున్నామంటున్న ప్రభుత్వం వాస్తవానికి ఏమీ చేయడం లేదనీ, అలా కంగా చేయాలని నిస్తే పదవులు దాసుని కోండలని అతో వచ్చే విద్యార్థులకు నిరాశే మైనట్లు కనుపడుతోందనీ విద్యార్థి సంఘాలు పేర్కొన్నాయి.

సంక్షేమ సంక్షేమ విభాగం నుండి విద్యార్థినులకు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మెస్ చార్జీలు మంజూరు చేసినప్పుడు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సమాంతరంగా మెస్ చార్జీలు ఇచ్చేవారనీ, ప్రభుత్వ హాస్టళ్లలో ఉన్నవారికి మాత్రమే మెస్ చార్జీలు చెల్లిస్తామనడం సర

కర్నాటక రాష్ట్ర లాటరీ

త్వరపడండి!
యీ టిక్కెట్టును
ఈ రోజే కొనండి!



ఫలితి టిక్కెట్టు రూ 3

మైసూర్ పేపర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ KSL—2138—TEL

ప్రతిపక్షాల సమైక్యత అభివృద్ధి పద్ధతులు: సమన్వయ సంఘం సూచన

న్యూఢిల్లీ జనవరి 7:

లోక్‌దల్ జనతా, కాంగ్రెస్ (ఎస్)ల సమన్వయ సంఘం బుధవారం ఇక్కడ సమావేశమై గంటన్నర సమావేశమైన కాంగ్రెస్ (ఇ)కి సమీపంగల ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపక్షాల మధ్య సమర్థవంతమైన సమైక్యతను పెంపొందించే పద్ధతులను ఈ సమావేశం పరిశీలిస్తుంది.

1971లో జనతాపార్టీ ఏర్పడినప్పటి అనుభవాన్ని జనతా విలీనపోవడాన్ని గుర్తుకు తెస్తూ సంఘం అపార్థాలు మళ్లీ జరుగరాదని ప్రజలకు హామీ ఇచ్చింది.

ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. క్రితంటి నెలాఖరున ఈ సమావేశ పార్టీల అధ్యక్షులు 6 గురు ఏర్పాటు చేశారు. సమావేశానికి సంఘంలోని ముగ్గురు సభ్యులు శ్రీ దేవరాజ అర్స్— ప్రొఫెసర్ మధూ దండవతే— శ్రీ బి. జానకిరామ్‌కు హాజరయ్యారు. వాళ్లతో సభ్యుడైన శ్రీ కిషన్ రంజన్ దాస్ మున్షీ సమావేశానికి రాలేక పోయారు.

ప్రతిపక్షాల సమావేశాన్ని పురస్కరించుకుని గడచిన కక్షలు, సంస్కరణలు, వ్యక్తిగత ఆశయాలకు సంబంధించిన, పర్యవసానాలకు అతీతంగా సమైక్యతను పెంచుకోవలసి సమావేశం భావించినట్లు ప్రొఫెసర్ దండవతే జారీచేసిన సమిష్టి ప్రకటనలో తెలుపబడింది.

సంఘం సమైక్యత పద్ధతులు గురించి మాట్లాడుతూ, ప్రతిపక్షాలు పొలాలు, పరిశ్రమలకు కాలు కలిసి పనిచేయాలని వ్యవహరించాలని— వ్యవస్థీకరణగా ఏకీకరణదారి దారితీసే పద్ధతిగా సమైక్యతను సాధించాలని సూచించింది.

ప్రతిపక్షాల సమైక్యతాకాంక్షల పాలక పక్షాన్ని— ప్రధానంగా శ్రీమతి కలవర పెడుతున్నాయని— ప్రధాని ప్రతిపక్షాల సమైక్యతా కృషిని దేశ విద్రోహ చర్యగా పేర్కొన్నారని సంఘం తెలిపింది. ప్రతిపక్షాల పట్ల ఆమెకున్న అసహనమే ఇందుకు కారణమని సమిష్టి ప్రకటన పేర్కొన్నది.

పెరిగిపోతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, పిల్లిమీదున్న దారిద్ర్యం మున్నగు వాటివల్ల ప్రజలు మళ్లీ తమకు విముఖం కలిగించే సమర్థమైన రాజకీయ సాధనం కోసం అన్వేషిస్తున్నారని ప్రకటన తెలిపింది. ప్రజల పోరాటాలకు అనుగుణంగా అటువంటి సాధనాన్ని సమకూర్చడం ప్రస్తుత కర్తవ్యం అని ప్రకటన తెలియజేసింది.

భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు 50 వేల మంది యాత్రికుల రాక

భద్రాచలం, జనవరి 7

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా సుమారు 50 వేలమంది యాత్రికులు భద్రాచలాన్ని సందర్శించారు.

వైకుంఠ ద్వారాలను ఇచ్చటగా 5 గంటలకు తెరిచారు. శోభాయమానమైన తెప్పోత్సవం నేటి ముఖ్య విశేషం. తెప్పోత్సవం కార్యక్రమాన్ని దూరదర్శన్ కేంద్రం టెలికాస్ట్ చేశారు. హంసలకారంలో అలంకరించిన మోటారు లాంచీలో శ్రీ సీతారామలక్ష్మణులు గోదావరిలో విహరించారు.

దేవాదాయశాఖమంత్రి శ్రీ పి.వి. చౌదరి, పార్లమెంటు సభ్యులు శ్రీమతి రాధాబాయి, శ్రీ అనంతరాములు, ఆంధ్ర ప్రాంత లఘుపరిశ్రమల సంస్థ అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి, ఉదయిత ఉన్నతాధికారులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

దేవస్థానం అధ్యక్షుడు శ్రీ మూర్తిరాజు ఉత్సవాలను నిర్వహించారు. (హిన్ద్)

భద్రాచలంలో తెప్పోత్సవం

భద్రాచలం, జనవరి 7 :

భద్రాద్రిలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి తెప్పోత్సవాన్ని 30 వేల మంది యాత్రికులు దర్శించారు. భక్తులు భజనలు చేస్తూ, నృత్యాలు చేస్తూ దేవతా విగ్రహాలను గోదావరి నది ఒడ్డుకు వూరేగింపుగా తీసుకువెళ్లారు. బాణా సంచా కాల్చారు.

సుందరంగా అలంకరించిన మోటారు పడవలో ఈ దేవతా విగ్రహాలను వుంచారు.

దేవాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మూర్తిరాజు, దేవాదాయ కమీషనరు శ్రీ పి. ఎస్. రాజగోపాలరావు, కలెక్టరు శ్రీ వేణుగోపాలరావు ఈ ఉత్సవానికి హాజరయిన వారిలో ఉన్నారు.

గిరిజనుడి హత్య

భద్రాచలం, జనవరి 7:

సోడె బాలయ్య [45] అనే గిరిజనుణ్ణి మరికొంతమంది గిరిజనులు అతని ఇంటిలో కత్తితో పొడిచి హత్య చేసినట్టు పోలీసులు తెలియజేశారు.

చింతూరుకు 12 కిలోమీటర్ల దూరంలో లోగర పాలగూడెం గ్రామంలో ఈ హత్య జరిగింది. భూవివాదాలు గొడవ హత్యకు కారణమని పోలీసులు తెలియజేశారు.

డిప్యూటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కే. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్రశ్రేణిలో ఎన్నుకోబడే అసమానమైన పనితనం



అప్సర ఎన్ డబ్ల్యు 321 (పట్టీలతో)
• ఆల్ సాలిడ్ స్టేట్ • మల్టీ బాండ్
• మాడ్యులర్



ఎంకోర్ హెచ్ డబ్ల్యు 621
• ఆల్ సాలిడ్ స్టేట్ • మల్టీ బాండ్
• ఎకానమీ టివి



అప్సర హెచ్ డబ్ల్యు 512
• ఆల్ సాలిడ్ స్టేట్ • మల్టీ బాండ్ • మాడ్యులర్
24 అంగుళం (610 మి.మీ) విశాలమైన స్క్రీనుతో



అప్సర డి డబ్ల్యు 321 (తలుపులతో)
• ఆల్ సాలిడ్ స్టేట్ • మల్టీ బాండ్
• మాడ్యులర్

డిమాన్‌స్ట్రేషన్ మరియు బుకింగ్ కొరకు దర్శించండి:

ECTV ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
హైదరాబాద్-500 762.

ASP/EC/8157

జంట నగరాలలో అదేక్షత డీలర్లు: ★ మెర్స్ కాలిదాస్ రేడియోస్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్—500001 ఫోన్: 57454. ★ మెసర్స్ నాలోడ్, 5—8—526, అబిడ్ రోడ్, తాజమహల్ హోటల్ సర్కిల్ ఎదుట, హైదరాబాద్—500 001. ఫోన్: 37618. ★ మెసర్స్ స్వప్నికా, సాగర్ స్ట్రీట్, లిబర్టీ టాకీస్ సమీపం, హైదరాబాద్—500 029. ఫోన్ 36897. ★ మెసర్స్ స్వప్నిక్ కమర్షియల్ కార్పొరేషన్, 7—2—626 (3561/3), ఆర్. పి. రోడ్, సికింద్రాబాద్— 500 003. ఫోన్: 75974,

సంక్రాంతి శుభ సందర్భంలో గొప్ప తగ్గింపు
6-1-82 నుండి 15-1-82 వరకు

రు. 500 లోపు చీరలపై 10 + 20% స్పెషల్ రిబేటు
రు. 500 పై బడిన అమ్మకమునకు 10 + 15% స్పెషల్ రిబేటు

సరికొత్త స్టాకు వచ్చియున్నది. వివాహాది శుభకార్యములకు పలయు అసలైన కెంపు తయారైన కంచి పట్టు చీరెలు, లంగాలు కంచి ధరలకే మా బ్రాంచీలలో లభిం నాణ్యమైన సేలం పంచెలు, లుంగీలు, కండువాలు, రెక్క చాపులు సేలం ధరలకే లభి

కంచి కామాక్షమ్మ పట్టు చేనేత కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ నెం. జి. 1612
గాంధి రోడ్, కాంచీపురం-1.

బ్రాంచీలు: 1. మసీదువీధి, అరండల్ పేట, విజయవాడ-520002. ఫోన్: 77875
2. 27/2వ అగ్రహారం, సేలం
3. 231/13, కృష్ణవార్కెట్, చిక్‌పేట, బెంగుళూరు-53.
4. ఉమ్మిడియార్స్ షాపింగ్ సెంటర్, అన్నాశాలై, మద్రాస్-2.

ఉపాధ్యక్షులు: వి. కె. ఆళ్వార్. కార్యదర్శి: జి. శంకరరామన్ బ్రహ్మణ్యం, బి.ఎ.

గమనిక: ఆదివారం, పండుగ దినములలో మా షాపు తెరువబడును. పక్కీ పేరు మాపి మోసపోకండి.

పశ్చిమగోదావరిజిల్లా సాంఘికసంక్షేమశాఖ

టెండరు నోటీసు

చిట్ టెండరు నోటీసు నెం. AX/DMTCPC/81-82 dt. 1-1-82.

ఈ దిగువ తెలిపిన పనికి ఎల్. ఎస్. కాంట్రాక్టుపై నిర్వహించుటకై పి. డబ్ల్యు. డి., ఆర్ అండ్ బి డిపార్టుమెంట్లలో నమోదయిన కాంట్రాక్టర్ల నుండి పశ్చిమ గోదావరిజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, ఏలూరువారు సీలుచేసిన కవర్లలో కోరుతున్నారు.

టెండర్లు ఏలూరులోని వారి కార్యాలయములో 23—1—82 మ. గం. 3—30 వరకు స్వీకరించబడి అవి అదే రోజున సా. గం. 4—30 కు తెరువబడును.

ఇతర డిపార్టుమెంట్‌లో నమోదయిన కాంట్రాక్టర్లు టెండరు షెడ్యూళ్ల కొరకు పంపుకొని దరఖాస్తులతోపాటు తమ రిజిస్ట్రేషన్ దాఖలాను సమర్పించవలెను.

టెండరు డాక్యుమెంట్ల కొరకు చేసే దరఖాస్తులను సాంఘిక సంక్షేమ శాఖాధికారి (సాధారణ) ఏలూరువారికి పంపాలి. ఇందుకుగాను సాంఘిక సంక్షేమ శాఖాధికారి (సాధారణ) ఏలూరువారి జమకు టెండరు షెడ్యూళ్లఖరీదును చెల్లించి (ఏ పద్దుతిలోను తిరిగి ఇవ్వబడదు) తీయబడిన డిమాండ్ డ్రాఫ్టును దరఖాస్తుతో జతచేసి పంపాలి అది డి. 18—1—1982 సా. గం. 5—00గాని లేదా అలాగానే చేరాలి.

ఒక సంవత్సరములో 30 లక్షల రూపాయల విలువగల భవనములను నిర్మించిన కంట్రాక్టర్లకే టెండరు షెడ్యూలు ఇవ్వబడును. కాని టెండరు షెడ్యూలు కోరు కాంట్రాక్టరులు దరఖాస్తుతో పైన చెప్పబడిన భవన నిర్మాణములో అనుభవమును గూర్చిన సర్టిఫికేట్లను జతపరచి పంపవలెను.

టెండరు షెడ్యూళ్లు డి. 21—1—82 ఉదయం 10—30 గం. మొదలు డి. 22—1—82 సాయంత్రం గం. 5—00 వరకు జారీచేయబడును. ఇ.ఎం.డి. మరియు ఎస్.ఎస్. డి. మినహాయించి మిగిలిన డిపాజిట్లు వరియు బ్యాంకర్ల చెక్కులు అంగీకరించబడవు. చెక్కులు అంగీకరించబడవు.

ఏకారణాలు తెలుపకుండా టెండర్లను వాయిదా వేయుటకు, లేదా నిరాకరించుటకు సాంఘిక సంక్షేమ శాఖాధికారి (సాధారణ) ఏలూరువారికి హక్కు గలదు.

గమనిక: టెండరు వేయుటకు ఆసక్తిగల టెండరుదారులు ఈ టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు. కాబట్టి పైన తెలిపిన నిర్ణయ తేదీన ఆఫీసు వేళలో ఏలూరులోని సాంఘిక సంక్షేమ శాఖాధికారి కార్యాలయమునందు స్వయంగా బట్వాడా తీసుకొనవలయును.

క్రమ సంఖ్య	పనిపేరు	టెండరు షెడ్యూళ్ల ఖరీదు	ఇ.ఎం.డి. 1½% వంతునవలసిన డిపాజిట్ మొత్తం	అగ్రిమెంట్ సమయంలో 1% వంతు డి.డి. రూపేణా	పనిపూర్తికి ఎత్తిన కాంట్రాక్టర్ పేరుతో కాంట్రాక్టర్ అర్హత	
1.	డ్రైన్ పేకింగ్ ట్రయినింగ్ కం ప్రొడక్షన్ సెంటరు భవనము, స్టాఫ్ క్వార్టర్స్— క్యాంటీన్ సహా మరియు సాంఘికసంక్షేమశాఖకార్యాలయనిర్మాణం.	రూ. 300	రూ. 22500	రూ. 15000	4 నెలలు	క్లాస్ I

(సం) పి. గోవిందప్ప, బి.ఎ.
డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు (బాధ్యత)

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. పుష్య అర్ధ త్రయోదశి
1982 వ సం. జనవరి 8 శుక్రవారం అర్ధ త్రయోదశి వ. 8—06
పిష్యా చతుర్థశి తె. 4—41 వజ్రగతి సా. 6—57, వర్జ్యం రా. 2—25 ల 3—51 కు.
1982 వ సం. జనవరి 9 శనివారం తొలి పుర్ణిమ రా. 1—23, ఆర్ద్రా సా. 4—18 వర్జ్యం రా. 3—04 ల 4—30 కు.

ఉరులేయని యొరిరించిన వరవర యుపేయము తన మనంబునకగు ధా
వొరులకు మని పేయకునికి వరాయణము పరమ ధర్మవధములెల్లన్
[మహాభారతము]

[illegible] పుష్యం శుద్ధ త్రయోదశి శుక్రవారం

కాంగ్రెస్ (ఐ) పార్టీలో కీచులాటలు

రాష్ట్రంలోని కాంగ్రెస్ (ఇందిర) పార్టీలో కీచులాటలు యీ మధ్య అధికమయ్యాయి. మంత్రులు, పార్లమెంటు సభ్యులు, లెజిస్లేటర్లు, జిల్లాపరిషత్ అధ్యక్షులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రచ్చకెక్కుతున్నారు; ఫిర్యాదులు, పత్రికాప్రకటనలు, మండన మండనల తారస్థాయి చేరాయి. స్థానికసంస్థల నియోజక వర్గాలనుంచి శాసనసభ దలికి ఎన్నికలు జరిగిన తరువాతి యీ వాదాలు మితిమీరిపోయాయి. కొన్ని సందర్భాలలో పిసిసి(ఇం) అధ్యక్షుని పైకూడా ఆరోపణలు వచ్చాయి. ఈ తగాదాలు చూస్తుంటే, పార్టీలో ఎంతమాత్రం క్రమశిక్షణ లేదని స్పష్టం అవుతుంది. అయితే కాంగ్రెస్ పార్టీలో వివాదాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు కొత్త ఏమీ కాదు కాని వీటికి కూడా ఒకస్థాయి ఉంటే బాగా ఉండదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ క్రమశిక్షణ క్రమంగా దెబ్బతింటూవచ్చి, యీ పదానికే అర్థం లేకుండా పోయింది. అశ్చర్యం ఏమంటే పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టాలన్న ఉద్దేశంతో ఎంతమందిని సస్పెండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. అయితే శ్రీ అంజయ్య మాత్రం పైకి గంభీరంగానే వ్యవహరిస్తున్నారు. మంత్రులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ఫిర్యాదులే రాలేదన్నారు. మంత్రులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసినా ఎవరు ఎన్ని ప్రకటనలు చేసినా ఫలితం లేదు. కొందరి ప్రకటనలు పత్రికలలో వచ్చినంత మాత్రాన పార్టీ బలహీనపడదనీ, పార్టీకి ప్రజల ఆదరణ, మద్దతు, అధి మార్గదర్శకత్వం ఉన్నాయి కనుక పార్టీకి ఎవరూ భయపడనవసరం లేదని ముఖ్యమంత్రి ధీమాగా చెప్పారు. అయితే ఆయన మాత్రం. ముఖ్యమంత్రికి గాని ఫిర్యాదు చేయకుండా పత్రికలకు ఎక్కడం పార్టీలో ఎంత అసంతృప్తి ఉందో అర్థం అవుతుంది. ఇలాంటి పరస్పరారోపణల వల్ల పార్టీ పట్ల ప్రజలకు ఎటువంటి భావం కలుగుతుందో ఆరోపణలు చేసేవారు, పార్టీ పదవులలో ఉండేవారు ఆలోచించాలి. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ హెచ్చుగా దెబ్బతింటున్నది పార్టీలోని వ్యతిరేకులవల్లనే గాని ప్రతిపక్షాలవల్ల కాదు. పైగా పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టడానికి పి.సి.సి. అధ్యక్షులు శ్రీ ప్రభాకరరావు చేస్తున్న ప్రయత్నం యీ పరిస్థితులలో వృథాకాక తప్పదు. శాసన సభ్య సభాపతి పదవిని వదలిపెట్టి శ్రీ ప్రభాకరరావు పార్టీ అధ్యక్షపదవిని చేపట్టినప్పుడు, పార్టీ పూర్వప్రతిష్ఠ పున రుద్ధరించబడగలదని చాలా మంది ఆశించారు. కాని పార్టీలో కొత్తగా చేరిన వారికి కూడా శాసన మండలికి పార్టీ టికెట్టు లభించడం వల్ల ఆయనపై విమర్శలు వచ్చింది. ఇద్దరు మంత్రులను పార్టీ నుంచి సస్పెండ్ చేసి, కొద్దిరోజుల తరువాత ఆ సస్పెన్షన్‌ను రద్దు చేయడంతో సస్పెన్షన్‌లకు ఉన్న విలువ తగ్గిపోయిందనే చెప్పాలి. శాసన మండలి ఎన్నికలకు ముందు శాసన సభకు జరిగిన మూడు ఉప ఎన్నికలలోనుకూడా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగినటు ఫిర్యాదులు వచ్చినా అప్పుడు ఎవరిపైనా చర్య తీసుకోనక పోవడం వలనే పార్టీ విద్రోహచర్యలు అధికమయ్యాయన్న విమర్శ కూడా ఉంది.

అయితే, కాంగ్రెసు పార్టీలో పూర్వంనుంచీ తగాదాలు ఉన్నా అది చాలావరకు ఒక సిద్ధాంతానికో, సమస్యకో సంబంధించి ఉండేవి. కొందరు కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రత్యేక పార్టీలను ఏర్పాటుచేయడం, కాంగ్రెస్‌వారిని ఓడించడం కూడా జరిగింది. కాని ప్రస్తుతం వస్తున్న తగాదాలు అన్నీ వ్యక్తిగత సంబంధమైనవే అవుతున్నాయి; ఇవి స్థానిక నాయకత్వం కోసం పడే తాపత్రయంలో భాగంగానే ఉంటున్నాయి ఇందువల్ల పార్టీ అధికంగా అప్రతిష్ఠపాలు అవుతోంది. క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టకపోతే, పార్టీకి భవిష్యత్తు లేకుండనే పరిస్థితి వచ్చింది.

హరిజనులపై అత్యాచారాలు; డి.వి.ఎస్.యు. ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 7
ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులపై అత్యాచారాలు అరికట్టేవిషయంగా ఇక్కడి జనరల్ బజార్ సమీపంలో ప్రదర్శన జరిపిన [illegible] బాలికలు, వితంతువులు మహిళలను [illegible] చేశారు.

[illegible] విద్యార్థి యూనియన్ (డిఎస్.యు.) పిలుపును పురస్కరించుకొని వారు ఈ ప్రదర్శన చేశారు.

అనంతరం పోలీసులు వారిని కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి వారిని మందలించి వదలి వేశారు.

రిజర్వేషన్ల కాలపరిమితి మీద తరచు వర్ణనలు

వెనుకబడిన తరగతుల వారికి కల్పించబడిన రిజర్వేషన్లు విషయంలో కాలపరిమితి పొడిగింపు అవసరమా కాదా అన్న విషయం రాష్ట్రంలో తర్జన భర్జనలు జరుగుతున్నవి. కొన్ని రాష్ట్రాలలో ఈ విషయం దివర్జ్యాలకు, అనేకవాదులకు దారి తీసిన విషయం అందరికీ తెలిసిందే.

మన రాష్ట్రంలో కూడ :— ఈ రిజర్వేషన్లు కాలపరిమితి పొడిగింపు విషయానికి తీవ్ర స్థాయిలోనే చర్చలు ఖండనమండనలు జరుగుతున్నాయి. ఇటీవల శాసనసభా సమావేశాలలో, హైకోర్టులో లా ఆఫీసర్ల నియామకాలలో రిజర్వేషన్ల పరిమితం పాటించబడ లేదన్న విషయాన్ని ప్రతిపక్షానికి చెందిన సభ్యులు కొందరు లేవనెత్తినప్పుడు, వ్యవసాయశాఖామంత్రి శ్రీ అయ్యపురెడ్డి గారికి, ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, జైపాల్ రెడ్డి, వోంకార్ వెంకయ్య నాయుడుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగిన పిదప, "రిజర్వేషన్ల కాలపరిమితి పొడిగింపు అవసరమా కాదా" అన్న విషయం పరిశీలించడానికి ఏకసభ్య కమిషన్ నియమిస్తున్నట్లు శ్రీ అయ్యపురెడ్డిగారు చెప్పారు. దరి మిలా, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. కె.మురళీధరరావు గారితో ఏక సభ్య కమిషన్‌ను నియమించడం, ఎనిమిదు వారాలలోగా రిపోర్టు అందజేయవలసి వుంటుందని కోరడం జరిగింది.

రిజర్వేషన్ల కాలపరిమితి పొడిగింపు అవసరమా కాదా అన్న విషయం నిర్ధారించడానికి అనేక విషయాలను పరిగణనలోకి తీసుకోవలసియున్నది. ఇప్పటి వరకు రిజర్వేషన్లు అమలు పరచడం వల్ల ఎన్నిన పలితాలేమిటి? ప్రస్తుత పద్ధతి లో వున్న లోపాలను తొలగించడానికి, ఏ విధానాన్ని అనుసరించడం అవసరం? అన్న విషయాలను ఆలోచించి చేపట్ట అవసరమంతైనా వుంది.

"వెనుకబడిన తరగతుల వారికి అన్ని రంగాలలోను రిజర్వేషన్లు కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కాని, స్వాతంత్ర్యం లభించిన 34 సం.ల తరువాత కూడ వెనుకబడిన తరగతుల వారి స్థితి గతులు ఏ మాత్రం మారుపు రాలేదు. ప్రభుత్వం కల్పిస్తున్నామని చెబుతున్న సౌకర్యాల వల్ల, వెనుకబడిన తరగతుల వారికి, ఒక శాతం కంటే ఎక్కువ మేలు జరగడం లేదు. హామీలన్నీ నాగితాల మీదే వుంటున్నవి. ఫలితం మాత్రం శూన్యం" అని ఆవేదన వెలిబుచ్చారాయన. ప్రముఖ వెనుకబడిన తరగతుల నాయకుడు. "వెనుకబడిన తరగతుల ప్రజల యొక్క ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులలో మార్పు రానంత కాలం రిజర్వేషన్లు అమలు పరచాలంటే. ఇది ప్రభుత్వ నైతిక బాధ్యత" అని ఆయన అన్నారు. "రిజర్వేషన్లు సరిగ్గా అమలుజరగడం లేదని మీరే అంటున్నారు కదా? అటువంటప్పుడు కాల పరిమితి పొడిగించడం వల్ల ప్రయోజనమేమంటుంది. మీరన్నట్లు వెనుక బడిన తరగతుల ప్రజల స్థితిగతులు మారుమారే రోజు ఏనాటికైనా వస్తుందంటారా. అని ప్రశ్నించగా "వెనుకబడిన తరగతులకు తాపిచ్చిన హామీలు సక్రమంగా అమలు జరుగుతున్నదో లేదో అని ప్రభుత్వం కావి, తమ కిచ్చిన హామీలు అమలు జరుగుతున్నాయా లేదో చూసి, వాటిని అమలు జరిపించుకోవడానికి వెనుకబడిన తరగతుల వారు కాని ప్రయత్నించక పోవడం వల్లనే నేటి పరిస్థితి నెదుర్కొంటి వెనుకబడిన తరగతుల వారం తా సంఘటిత పై నప్పుడు హామీలు అమలు జరుగుతాయి. వారి పరిస్థితులు మెరుగుపడే రోజు వస్తుంది" అని వివరించారు.

ఒక హోరు మూల గ్రామంలో నివసిస్తున్న వెనుకబడిన తరగతులకు చెందిన విద్యాధికుడైన ఒక నిరుద్యోగి యువకుడ్ని ఇదుగో రిజర్వేషన్లు కల్పించిన సోట వానవ్నవమే. అని అమలు జరుగుతున్న పటా వాస్తవమే. కాని వాటినుండి వెనుకబడిన తరగతులకు చెందిన నిజమైన పేద వాడికి ఏం మేలు జరిగింది? వెనుకబడిన తరగతుల నాయకులమని చెప్పుకొంటున్న వారు వారి తాబేదార్లు పలుకుబడి కలిగిన వారు, పట్టణాలలో నివసిస్తున్న వారు మాత్రమే వీటి వల్ల లాభం పొందుతున్నారు. నిజమయిన వెనుక బడిన తరగతివాడికి పరితం దక్కనపుడు రిజర్వేషన్లు వుంటే ఏం? లేకపోతే ఏం?" అన్నాడు. 'వెనుకబడిన తరగతులకోసం రూపొందించిన సౌకర్యాలు పాలవా యంత్రాంగంలోని అవమర్యాద వల్ల, రాజకీయవాదులోల్లు కరుడు గట్టిన అవినీతి వల్ల, నీపరీతి పెరిగిన జాప్యం [రెడ్ టేపిజమ్] వల్ల వారికి దక్కకుండా పోతున్నాయి" అని ఆవేశంగా అన్నాడీ యువకుడు.

"డా. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా, 1979 లో ప్రభుత్వం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల మధ్య సభలు జరిగాయి. రిజర్వేషన్ల సౌకర్యాల మీద 10 సం.లు పొడిగించాలని ఆ సభలలోనే తీర్మానించారు. ఈ మేరకు 1980 లోనే జి. ఓ. విడుదల చేశారు. అటు వంటప్పుడు, రిజర్వేషన్ల సౌకర్యాన్ని పొడిగించాలా? వద్దా? అన్న అనవసరమైన చర్చ ఎందుకో అర్థంకాదు. వెనుకటి ప్రభుత్వ మిచ్చిన హామీని నెరవేర్చ వలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద వుంది. ఈ పద్ధతిని మరో 10 సం.లు పొడిగించిన తరువాత, ఈ పద్ధతి లోని లోపాల్ని సరిదిద్దడానికి దీని స్థానే మరొక కొత్త పద్ధతి ప్రవేశ పెట్టడం ఎంచిత" అన్నాడు ఒక వెనుకబడిన తరగతులకు చెందిని వ్యక్తి. "అంటే ఈ నాడున్న రిజర్వేషన్ల పద్ధతి వల్ల వెనుకబడిన తరగతుల వారికి జరుగవలసిన న్యాయం జరగడం లేదు అంటున్నారు. ఈపద్ధతి వల్ల లబ్ధి కులాలకు చెందిన సమర్థులైన నిరుపేద వారికి న్యాయం జరుగుతుందన్న అభిప్రాయమే వుంది. అటు వెనుకబడిన తరగతుల వారికి, యితు ఇబ్బ కులాల వారికి న్యాయం జరుగనప్పుడు, వీటిని ఎందుకు అమలు పరచాలి? లోప భూయిష్ఠమైన ఈ రిజర్వేషన్ల విధానాన్ని తొలగించి, దాని స్థానే ఆచరణ యోగ్యమైన మరొక విధానం ప్రవేశ పెట్టాల్సిందే" అనేది యితని అభిప్రాయం.

— వీ లి ను.
(సశేషం)

పినిమాహాలులా లేక కారాగార గృహములా

అయ్యా, యిటీవల ప్రతి పూటలోను ప్రతి సినిమా హాలులోను విశ్రాంతి సమయములో మెయిన్ గేట్లు పూర్తిగా మూసివేసి హాలులోని ప్రేక్షకులు బయటకు వెళ్ళుటకు వీలు లేకుండా చేయుచున్నారు. ప్రతిహాలులోను క్యాంటీన్‌వారు అన్ని వస్తువులదాదాపు 50 శాతం ఎక్కువ ధరలకు అమ్ముచున్నారు. బయటకు వెళ్ళు అవకాశము లేనందున హాలుక్యాంటీన్‌లోనే కొనవలసి వచ్చుచున్నది. హాలులోని ప్రేక్షకుడు వారి యిష్టమయిన పద్ధతిలో బయటకు వెళ్ళకుండా మెయిన్ గేటు మూసివేయుటకు అవి జైళ్ళు కాదుకదా! లేక పశువుల కొట్టాయం కాదు గదా! ప్రేక్షకుని స్వేచ్ఛను అరికట్టుటకు హాలు వారికి ఎవరు హక్కు యిచ్చినారు. యీ మధ్య గుంటూరులో ఒక థియేటరులో విచారించగా విశ్రాంతి సమయములో ప్రేక్షకులు రోడ్డుపీదకు వచ్చి ట్రాఫిక్‌ను అంతరాయపరచుచున్నారని కలెక్టరు గారు ఆ విధముగా ఆర్డరు యిచ్చినట్లు చెప్పినారు. నిజముగా అది కలెక్టరు గారి ఆర్డరో లేక థియేటరులోని క్యాంటీను అధ్యక్షుడు యిచ్చిన వార్కి లాభించేందుకు ఆ విధముగా చేయుచున్నారో తెలియుటలేదు. నిజముగా ట్రాఫిక్‌కు అంతరాయము అయినచో ప్రతి ఆట ప్రారంభ సమయములోను ఆటను వదిలివచ్చుచున్నా ఇంకా మరింత ట్రాఫిక్ అంతరాయం కలుగుచున్నదా కదా ఆటనంతటి సమయంలోనికి వెళ్లిన ప్రేక్షకులు అసలు లోపల్లో మీరకు రాకుండా యుండు పటుల సరియు మెయిన్ గేట్లను శాశ్వతముగా మూయించ వచ్చును గదా!

వేర్నె మోహనరావు, మెయిన్ రోడ్, చీరాల.

యమ్మిగనూరులో

అయ్యా, మా యమ్మిగనూరు తాలూకాలో వస్త్రాక్షముపురపాలక సంఘము ఏడున్నది. ఎలెక్షను ముందు దనికులు చెయిర్ మాన్లు చాలా పనులు వస్తుకున్నారు. కాని ప్రతి వీధియందు కొళాయిలు మాత్రము పైపులకు అమర్చలేదు. చాలా కొళాయిలు ఎప్పటికీ తీరేలాగా ఉన్నవి. వీధికాలువలు శుభ్రము చేయలేనందున రోడ్లపై పారుచున్నవి మురికి కాలువలు, దోమలు, పురుగులు యిండ్లయందు తాండవము ఆడుచున్నవి. ప్రజలు అనారోగ్యాలై మందులు కొనటానికి డబ్బులు లేక, చాలా మంది బాధపడుచున్నారు. సివర్సుమెంటు ఆస్పత్రులు యందు మందులు లేనట్టే మారి పోయింది ఆ గ్రామం. మా గ్రామంలో జనాభా సుమారు 10 వేల మంది యున్నారు. కాని కనీస సౌకర్యాలు పొందలేక నానా దుస్థితికి పాల్పడుతున్నారు. పూరలో విద్యుద్దీపములు మరి మారు 70 వరకూ యున్నవి. వాటిలో 20 మాత్రమే వనిచేస్తున్నవి. కాలువలు మురికి కంపు. వాయుకుల ఇండ్ల సౌకర్యం కొరవే తప్ప ప్రజల శ్రేయస్సును కోరువారే లేకపోగా గ్రామం అధోగతి పాలవుతుంది. ఈ గ్రామంలో వ్యభావాన్ని కలిగించే రాజకీయ భావాలు పెరగడం తప్ప గ్రామాభివృద్ధి మాత్రం పెరగడంలేదు. కనుక గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధికి తీసుకురాగలరని నా ప్రార్థన.

—చేరువాడల కృష్ణరావు, గాజులరేగ (వి.వ)

పరీక్షలు ఎప్పుడు ప్రభూ ?

అయ్యా ! 1980—81 సంవత్సరములో రాష్ట్రములో ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు ప్రభుత్వము అనుమతి లేకుండా ప్రారంభించిరి. అయితే వీటిలో కొన్నింటికి మాత్రము ప్రభుత్వము రికగ్నేషన్ ఒక ఏడాదిపాటు 1980—1981 ఇచ్చిరి. ఆ సంస్థలలో శిక్షణపూర్తిచేసిరి. టి. పి. కూడా చేసి సకాలములో అందించిరి. అయితే పరీక్ష రాసుటకు కూడా వెళ్లింపితిమి కాని అప్లికేషన్‌పారము రాలేదు. కాని పరీక్షలు ఎప్పుడో తెలియదు. అయితే శిక్షణ పొందినవారు నిరాశ జనకమగుచున్నారు. కాబట్టి ప్రభుత్వము నిర్లక్ష్యమును చేయక తొందరగా ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు జీవితమును తోవ చూపించుతారని ప్రభుత్వము వారిని వేయి రండములతో ప్రార్థిస్తున్నాను.

—యస్. జేమీసుందరరావు, టీచర్ ట్రైనీస్, కంట్రగడ, పెద్దాపురం (శ్రీకాకుళం)

రేడియో — సినిమాలు

అయ్యా ! ఆకాశవాణి ఇదివరలో సంక్షిప్త శబ్ద చిత్రాలు వినిపించేది. ప్రస్తుతం దానికి స్వస్తి చెప్పింది. ఎందుకో అర్థంకావడంలేదు ? కేవలం వినోదానికి కూడా తెలుగు శ్రోతలకు వోమకోలేదా ! టి. వి. లలోనే వివిధ భాషా చిత్రాలు ప్రసారం చేస్తున్నప్పుడు ఇక మన ఆకాశవాణి ద్వారా వినిపించడంలోగల తప్పేమిటో? రేడియోలో సినిమాలను వినిపిస్తే సినిమాలు తూడ్డం మానేస్తారనే వార్త ఒట్టి అపోహ ! ఇకనైనా ఆకాశవాణిలో చలన చిత్రాలు వినిపించేలా చేస్తారని ఆశిస్తూ...

— యస్. పి. చంద్ర, కార్యదర్శి, రాయలసీమ రేడియో శ్రోతల సంఘం, ధర్మవరం (ఆర్. యస్.) 515672

రాక్షసులు — దేవతలు

అయ్యా! 25—11—81 న తేదీ పత్రికలో అనుదేవరపేట మండి శ్రీ కె. భాస్కరం వ్రాసిన లేఖ చూచి. ఇది వ్రాస్తున్నాను.

ఒక రైలుకు పెద్ద యాక్సిడెంట్ అయితే. ఒక పెట్లో ఉన్నవారంతా మరణిస్తారు. ఒక పెట్టు మిగిలి ? ఇంకా చాలామంది పోవచ్చు. అలాగే తరగతిలో కొంతమంది అల్లరివారుంటే ఉపాధ్యాయుడు తరగతిలోని వారందరికీ శిక్షణనీయవచ్చు. అలాగే. అక్కడ రాక్షసులకూ జరిగింది. దుష్టుడి స్నేహం వలన మంచివాడుకూడా చెడిపోతాడని వస్తుపోతాడని మనం అనేక కథలు చదువుకొన్నాం. ఒకవేళ అప్పటి ఆ మధ్యనంలో మంచి రాక్షసులన్నా వారా విధంగా నష్టపడి ఉంటారు. కాబట్టి బ్రహ్మ జాతి విషక్షితో లిఖిస్తాడో. కాదో పై ఉదాహరణలవలన అర్థమైన దనుకుంటాను.

ఇక క్రియాశీలానివద్దాం "ఎట్టుగ బాటుపడ్డ" అన్న పద్యం చక్కని క్రియాశీలాన్ని బోధిస్తోంది. ప్రస్తుం లేపోవే ఫలితాలక్కడం. అలాగే ప్రస్తుం ఉన్నది గిడాలని కూర్చుంటే ఫలితము ఉండదని కూడా పద్యం చెప్తున్నది. ఎందుచేతనంటే దేవతలుకూడా అమృతం కోసం క్షీరసముద్రమును మథించవలసి వచ్చింది. నిజానికి రాక్షసులకంటె దేవతలే ఎక్కువ కష్టపడ్డారు. కనుక పద్యం పై వీరిని కూడా బోధిస్తున్నది.

ఆత్మవిశ్వాసం. క్రియాశీలం దెబ్బ తినకుండా విద్యార్థులకు బోధించే పద్ధతి ఇదే.

— ఎస్. ఎస్. ఆర్. చక్రవర్తి, తెలుగు పండితులు, వి.పి. ఎస్. పబ్లిక్ స్కూలు, విజయవాడ.

లేఖలు

దులుకూడా పరిగ్గాలేవు. ఆడవాళ్ల పాయిఖానాదొడ్లు శుభ్రము లేనందున జాలా బాధపడుచున్నారు.

జి. రంగిన్సు, సీకర్స్ ఇన్స్పెక్షన్స్ ప్రెసిడెంటు, యిమ్మినూరు (కర్నూలు)

ఖండించాలి

అయ్యా ! ప్రముఖ కార్మిక నాయకుడు భారతీయ జనతా పార్టీ కార్యదర్శి అయిన శ్రీ నరేంద్రపై వనల్ వగర్‌లో జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న వారందరు ఖండించదగినట్టిది.

నానాటికి భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలు మొగ్గుతున్న ఆదరణకు అసూయ చెందినవారే ఈ దాడి జరిపించారన్నది స్పష్టం. ఈ మాయలవారికి ఈ పనిచేసినవారిని వెలికి తీయించాలని తద్వారా తమ యొక్క నిజాయితీని రుజువు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

అన్వర్ అలీ, గోశాల వీధుల లోయర్ (నిజామాబాద్)— 503185

లాటరీ సొమ్ముతో మసీదు నిర్మాణం

అయ్యా ! 'భాగ్యలక్ష్మి' లాటరీలో లక్షమం జిల్లాకు చెందిన శ్రీ మహమ్మద్ జాన్ మియాకు 5 లక్షలు లభించుటవలన అందులో కొంత సొమ్ముతో తన గ్రామంలో మసీదు నిర్మించదలచుకున్నారని 'ఆంధ్రపత్రిక' ద్వారా తెలిసి ఈ లేఖ వ్రాయవలసి వచ్చినది. ఇస్లాంలో మద్యము, జూదము లాంటివి పూర్తిగా నిషేధించి వీటిని ఘోరమైన తప్పులుగా చెప్పబడినవి. ఇస్లాంలో లాటరీలు కూడ జూదములో జాబితాలో చేరియున్నవి. ఇటువంటి సొమ్ముతో మసీదు నిర్మాణము ఇస్లాం సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధము.

—అలంగీర్ బాష, జయా ఇండస్ట్రీస్, తణుకు.

గాజులరేగ

అయ్యా ! మాది ఒక కుగ్రామనగరం, అదే విజయనగరం. ఆ నగరంప్రక్కనే యున్నది ఒక గ్రామం, ఆ గ్రామమే గాజులరేగ. మా గ్రామానికి కావలసినంతమంది ప్రముఖులున్నారు. వారి లేనట్టే మారి పోయింది ఆ గ్రామం. మా గ్రామంలో జనాభా సుమారు 10 వేల మంది యున్నారు. కాని కనీస సౌకర్యాలు పొందలేక నానా దుస్థితికి పాల్పడుతున్నారు. పూరలో విద్యుద్దీపములు మరి మారు 70 వరకూ యున్నవి. వాటిలో 20 మాత్రమే వనిచేస్తున్నవి. కాలువలు మురికి కంపు. వాయుకుల ఇండ్ల సౌకర్యం కొరవే తప్ప ప్రజల శ్రేయస్సును కోరువారే లేకపోగా గ్రామం అధోగతి పాలవుతుంది. ఈ గ్రామంలో వ్యభావాన్ని కలిగించే రాజకీయ భావాలు పెరగడం తప్ప గ్రామాభివృద్ధి మాత్రం పెరగడంలేదు. కనుక గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధికి తీసుకురాగలరని నా ప్రార్థన.

—చేరువాడల కృష్ణరావు, గాజులరేగ (వి.వ)

పరీక్షలు ఎప్పుడు ప్రభూ ?

అయ్యా ! 1980—81 సంవత్సరములో రాష్ట్రములో ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు ప్రభుత్వము అనుమతి లేకుండా ప్రారంభించిరి. అయితే వీటిలో కొన్నింటికి మాత్రము ప్రభుత్వము రికగ్నేషన్ ఒక ఏడాదిపాటు 1980—1981 ఇచ్చిరి. ఆ సంస్థలలో శిక్షణపూర్తిచేసిరి. టి. పి. కూడా చేసి సకాలములో అందించిరి. అయితే పరీక్ష రాసుటకు కూడా వెళ్లింపితిమి కాని అప్లికేషన్‌పారము రాలేదు. కాని పరీక్షలు ఎప్పుడో తెలియదు. అయితే శిక్షణ పొందినవారు నిరాశ జనకమగుచున్నారు. కాబట్టి ప్రభుత్వము నిర్లక్ష్యమును చేయక తొందరగా ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు జీవితమును తోవ చూపించుతారని ప్రభుత్వము వారిని వేయి రండములతో ప్రార్థిస్తున్నాను.

—యస్. జేమీసుందరరావు, టీచర్ ట్రైనీస్, కంట్రగడ, పెద్దాపురం (శ్రీకాకుళం)

రేడియో — సినిమాలు

అయ్యా ! ఆకాశవాణి ఇదివరలో సంక్షిప్త శబ్ద చిత్రాలు వినిపించేది. ప్రస్తుతం దానికి స్వస్తి చెప్పింది. ఎందుకో అర్థంకావడంలేదు ? కేవలం వినోదానికి కూడా తెలుగు శ్రోతలకు వోమకోలేదా ! టి. వి. లలోనే వివిధ భాషా చిత్రాలు ప్రసారం చేస్తున్నప్పుడు ఇక మన ఆకాశవాణి ద్వారా వినిపించడంలోగల తప్పేమిటో? రేడియోలో సినిమాలను వినిపిస్తే సినిమాలు తూడ్డం మానేస్తారనే వార్త ఒట్టి అపోహ ! ఇకనైనా ఆకాశవాణిలో చలన చిత్రాలు వినిపించేలా చేస్తారని ఆశిస్తూ...

— యస్. పి. చంద్ర, కార్యదర్శి, రాయలసీమ రేడియో శ్రోతల సంఘం, ధర్మవరం (ఆర్. యస్.) 515672

రాక్షసులు — దేవతలు

అయ్యా! 25—11—81 న తేదీ పత్రికలో అనుదేవరపేట మండి శ్రీ కె. భాస్కరం వ్రాసిన లేఖ చూచి. ఇది వ్రాస్తున్నాను.

ఒక రైలుకు పెద్ద యాక్సిడెంట్ అయితే. ఒక పెట్లో ఉన్నవారంతా మరణిస్తారు. ఒక పెట్టు మిగిలి ? ఇంకా చాలామంది పోవచ్చు. అలాగే తరగతిలో కొంతమంది అల్లరివారుంటే ఉపాధ్యాయుడు తరగతిలోని వారందరికీ శిక్షణనీయవచ్చు. అలాగే. అక్కడ రాక్షసులకూ జరిగింది. దుష్టుడి స్నేహం వలన మంచివాడుకూడా చెడిపోతాడని వస్తుపోతాడని మనం అనేక కథలు చదువుకొన్నాం. ఒకవేళ అప్పటి ఆ మధ్యనంలో మంచి రాక్షసులన్నా వారా విధంగా నష్టపడి ఉంటారు. కాబట్టి బ్రహ్మ జాతి విషక్షితో లిఖిస్తాడో. కాదో పై ఉదాహరణలవలన అర్థమైన దనుకుంటాను.

ఇక క్రియాశీలానివద్దాం "ఎట్టుగ బాటుపడ్డ" అన్న పద్యం చక్కని క్రియాశీలాన్ని బోధిస్తోంది. ప్రస్తుం లేపోవే ఫలితాలక్కడం. అలాగే ప్రస్తుం ఉన్నది గిడాలని కూర్చుంటే ఫలితము ఉండదని కూడా పద్యం చెప్తున్నది. ఎందుచేతనంటే దేవతలుకూడా అమృతం కోసం క్షీరసముద్రమును మథించవలసి వచ్చింది. నిజానికి రాక్షసులకంటె దేవతలే ఎక్కువ కష్టపడ్డారు. కనుక పద్యం పై వీరిని కూడా బోధిస్తున్నది.

ఆత్మవిశ్వాసం. క్రియాశీలం దెబ్బ తినకుండా విద్యార్థులకు బోధించే పద్ధతి ఇదే.

— ఎస్. ఎస్. ఆర్. చక్రవర్తి, తెలుగు పండితులు, వి.పి. ఎస్. పబ్లిక్ స్కూలు, విజయవాడ.

పోలీసుల చిత్రహింసకు గురైన యువకుని దీనగాథ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, జనవరి 7: లాంగిలిచికి బడిన బంగారు వస్తువులను తాను అమ్మానన్న అనుమానంతో ఎంత చెప్పినా వినిపించుకోకుండా 2వ టవున్ క్రైం విభాగంకు చెందిన ఇద్దరు పోలీసులు రెండవ తేదీ అర్ధరాత్రి చిత్ర హింస పెట్టి ప్రభుత్వ ఆస్పత్రిపాలు చేసినట్లు చిల్లా వెంకటేశ్వరరావు అను వ్యక్తి విలేఖరులకు విన్న ఉదయం బాధపడుతూ చెప్పలేక చెప్పలేక చెప్పారు.

ఈ చిత్ర హింస, అవమానం భరించి లేక 3వ తేదీ ఉదయం ప్రభుత్వాస్పత్రి మొదటి అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకో ప్రయత్నించినట్లు అతడు పేర్కొన్నారు. అంతే గాక రక్తంతో తడిసిన తన బట్టలను విలేఖరులకు చూపించాడు.

శ్రీ వెంకటేశ్వరరావు కథనం అనుసరించి, తన బంధువు అయిన శ్రీమతి మజ్జి సరస్వతి సుమారు 5 వేల శ్రీంటల రెండు చేతి మురుగులు ఇచ్చి తాకట్టు పెట్టి సొమ్ము ఇప్పించమనగారు. 1100లు, చెవిదిద్దులు ఇచ్చి తాకట్టు పెట్టంచిరి. 400లు ఇప్పించడం జరిగింది. ఆ తర్వాత అతడు రాజమండ్రి, కంటి వగైరా పట్టణాలకు వ్యాపారం నిమిత్తం వెళ్లిపోయి, ఇటీవలనే తిరిగి ఇక్కడకు వచ్చాడు.

తాకట్టు నగలు విడిపించుమని సత్యవతితో అతడు చెప్పగా, ఆమె బంగారు చేతి గాజులు అత ఇచ్చి అమ్మి బాకీ తీర్చమని చెప్పగా, అతడు ఆ పని చేశాడు. అంతటితో ఈ కథ అయిపోలేదు.

ఇటీవల 'ఏలూరులో ఒకపక్కల్లో జరుగుతున్న చోరీలు' అన్న వార్త ఆంధ్రపత్రికలో వచ్చిన దరిమిలా, ఈ చోరీలకు బాధ్యుడని అనుమానించబడుతున్న గెద్దా సత్యనారాయణ అను కుర్రవాణి పోలీసులు పట్టి చేయడంతో పై కథలడ్డం తిరిగింది.

నిందితుడు సత్యనారాయణ శ్రీమతి సత్యవతి తమ్ముడు కావడం, అతడు పోలీసుల కస్టడీలో కథలో ఈ చోరీలకు తన అక్క సత్యవతి బాధ్యురాలని, కాలకూరాలని చెప్పడం జరిగింది. అంతే గాక దొంగిలించిన బంగారు వస్తువులలో కొన్నిటిని తమ బంధువైన చిల్లా వెంకటేశ్వరరావుద్వారా అమ్మించినట్లు అక్కా, తమ్ముడు చెప్పారు.

అంతటితో పోలీసుల దృష్టి, వెంకటేశ్వరరావు మీద పడటంలో అతడ్ని, అతని ముసలి తల్లి శ్రీమతి అప్పాయమ్మను జనవరి 1

ఓ మహాత్మా!!

పెద్దాపురంలో పెద్దాయి విగ్రహం దుస్థితి!

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంపట్టణంలో మరణమృదంగిడిసెంటర్లో గతకొద్దిళ్లుగా ఎటువంటి సంస్కరణకు నోచుకోకుండపడిఉన్న మహాత్ముని శిథావిగ్రహంపోలా ఇది. నిత్యం వేలాదిమంది మనలే సెంటర్లో ఒక శిథా విగ్రహం అధ్వాన్న స్థితిలో ఉండటం అందువా జాతిపితగా పేరు పొందిన గాంధిమహాత్ముని విగ్రహం దయనీయ స్థితిలో ఉండటం ఆశ్చర్యకరం. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడి చేతులు విరిగి దుమ్ము ధూళి పేరుకొనిపోయి ఉన్న పట్టించుకునే నాథుడే లేడు.

ఈ దుస్థితి చాలదన్నట్లు ఒక విద్యార్థి తన ఎన్నిక ప్రచారం కోసం మరెక్కడా చోటు లేనట్లు గాంధిగారి బొమ్మ మీద శుభ్రంగా వినాదాలు రాసుకున్నాడు.

— వి. సత్యనారాయణమూర్తి.



[నిన్నటి సంచిక తరువాయి]

8

వాడు వెళ్లాక పార్వతికి నిద్రపట్టలేదు. ఈ సంగతి అమ్మమ్మగార్కి, చిన్నదొర గార్కి తెలిస్తే రంగడ్ని ఎక్కడ కొడతారోనని భయంతో హడలిపోయింది. వాడు వచ్చి వరండాలో పడుకున్నమీదట అప్పుడు నిద్రపట్టింది.

ఆ మర్నాడు తీరిగ్గా గట్టుమీద కూర్చుని జీడీలు తింటూ సినిమా కథ మొత్తం పార్వతికి వినిపించాడు రంగడు అంతేకాదు కొనితెచ్చిన పాటల పుస్తకం చూపించి ఒక్కోపాట పాడి వినిపించాడు. రోజూ చెప్పుకున్న కథే మళ్లీ మళ్లీ చెప్పుకుని దాన్నోవున్న పాటలన్నీ ఇద్దరూ కలిసి పాడుకునేవారు. ఎక్కువగా "చల్లని రాజా ఓ చందమామా" అనే పాట పాడుకునేవారు. రంగడు "భలే అమ్మాయిలు" సినిమా చూసొచ్చాడు. ఆ కథ చెప్పుకుంటూ పాతదవకముందే "మలీశ్వరి" సినిమా వచ్చింది. ఆ సినిమా చూసొచ్చిన రంగడు పార్వతికి కథ చెప్పగానే పార్వతికి కూడా ఆ సినిమా ఎలాగైనా సరే చూడాలనిపించింది. అదే రంగడితో చెప్తే సరేనని రెండో ఆటకు తీసుకెళ్లాడు.

రంగడి వెనుక కూర్చుని సె కిలోమీద వెళ్తుంటే పార్వతికి ఎంతో ఆనందంగా వుంది. థియేటర్లో సినిమా అయ్యాక తర్వాత గుడివాడెప్పుడూ చూసి యెరుగదు. లైట్లు వెలుగులో బజార్లన్నీ మెరిసిపోతుంటే చిత్రంగా అనిపించింది. వాళ్లు దగ్గరకు చేరుకునే వరకి ఎవరైనా చూస్తారేమోనని భయంవేసింది. కేసీడిగావున్నచోట నిలబడి జనమంతా లోపలికెళ్లాక బేడా, బేడా పెట్టి వేంటిక్కెట్లు కొనుక్కుని లోపలికెళ్లి కూర్చున్నారు. సినిమా అయ్యాక జాగ్రత్తగా ఇల్లు చేరుకున్నారు. ఎవరికీ ఎటువంటి అనుమానమూ రాలేదు.

పార్వతి పాట్టు పాడితే రంగడు వినేవాడు. పదే పదే "ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు" అనే పాటను పాడుకునేవారు. అలా హాయిగా రోజులు గడిచిపోతున్న సమయంలో ఓరోజు పార్వతిని మాతిమ్మగారు ఇంటికెళ్లమని పంపించింది. రంగడు గొడవను మేపుకొచ్చేసరికి పార్వతి కనిపించకపోయేసరికి "పార్వతేదండి అమ్మమ్మగారని" అడిగాడు. "ఇంటికెళ్లిందిరా" అంది అవిడ. పార్వతి ఇంటికెళ్తానని తనకు చెప్పలేదే? ఎన్నోసార్లు వాళ్లమ్మ ఇంటికి రమ్మని చెప్పివెళ్లేది అయినా పార్వతి వెళ్లేదికాదు. వాళ్లమ్మే తీరికున్నప్పుడు ఒచ్చి చూసిపొయ్యేది. అదేమంటే వాకు అమ్మమ్మగారి దగ్గరే బాగుందనేది. అప్పుడప్పుడు వింక్కటాపుడు కూడా ఒచ్చి చూసిపోయేవాడు. ఎప్పుడన్నా ఏదన్నా వనివుండి మాతిమ్మగారు కనకమ్మగారింటికి వెళ్లిరమ్మంటే అప్పుడొకడుగు ఇంటికేసి ఒచ్చేది. అంతేకాని పార్వతికి ఇంటికెళ్లాలనే అనిపించేదికాదు. వుండిలేని సంసారమైనందున పోలమ్మకూడ ఓ పూట గడిచినా గడిచినట్టేనని అంతగా రమ్మని పార్వతిని పిలిచేదికాదు.

రంగడు పొద్దుగూకి పనంతా అయ్యాక ఇంటికెళ్లి మా అమ్మమ్మ జూసొస్తానని చిన్నదొరగారికి చెప్పి ఇంటికొచ్చాడు. రాగానే తల్లి తండ్రీ, అన్నలు, వదినలు చుట్టేసి కబుర్లలో ముంచేశారు. వూళ్లోకొచ్చి చాలా రోజులైనందున కనిపించిన ప్రతివాళ్లూ పలకరిస్తుంటే పొరుగూరు నుండి వచ్చినట్లుగా అనిపించింది. అందరితోనూ మాట్లాడి పార్వతి ఇంటికెళ్లాడు.

అది ఒంటి నిట్టాడు పాక. ఆ పాకలో పార్వతి ఓ మూలా తాటాకులమీద కూరునివుంది. రంగడ్ని చూస్తూనే సిగ్గుతో తల ఒంచుకుంది. "పార్వతీ" అంటూ లోపలికెళ్లబోయేసరికి ఓ ముసలామె "పార్వతీ లేదు, గీర్వతీ లేదు. మొగపిలా డిని లోపలికి రానడమేమిటి? బయటకెళ్లు బయటకెళ్లంటూ" కసిరింది. పార్వతి తల్లి ఎచ్చాలకోసం కోట్లు కొట్టుకు వెళ్లిందట. పార్వతి తమ్ముళ్లిద్దరూ వాకిట్లో ఆడుకుంటున్నారు. ముసల్ది కసురుకునేసరికి రంగడికి అంతా అయోమయం అనిపించింది చీకట్లో ఇంటి వెనుకకు వెళి ఒంటిచువ్వ కిటికీగుండా లోపలికి చూశాడు. కిటికీ ప్రక్కనే కూర్చున్న పార్వతి గుడ్డి వెలుగులో కనబడుతుంటే "పార్వతీ" అని మెల్లగా పిలిచాడు. పార్వతి కిటికీలో ముఖం పెట్టి "రంగా వెళిపో ఎవరన్నా చూస్తే బాగోదు" అంది మెల్లగా. "రేపు పనికోస్తావా?" అన్నాడు మెల్లగానే. "రానని" తలవూపి వెళ్లిపొమ్మని సైగచేసింది. రంగడికేమీ అర్థంకాలేదు.

పార్వతి ఒక్కతే ఆడపిల్ల అయినందున పోలమ్మ చుట్టాలను పిలుచుకుని సమర్తవేడుక జరుపుకోవాలని అందరికీ కబురుచేసింది. తొమ్మిదో రోజుకు అంతా దిగారు. పార్వతి పెద్ద మేనత్త లక్ష్మీకాంత ఏలూరులో వుంటుంది. వాళ్లకు పువ్వుల కొట్టువుంది. ఆవిడకు ఒక్కడే కొడుకు. ముగ్గురు కూతుళ్లు. కొడుకు స్కూల్ ఫైనల్ పాసై ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నాడు. ఆవిడ పార్వతిని చూడటం ఇదే మొదటిసారి. ఎప్పుడో రెండేళ్ల పిల్లప్పుడు ఒచ్చి చూసిందంటే మళ్లీ ఇదేరావడం. వచ్చిన దగ్గర నుండి లక్ష్మీకాంత కన్ను పార్వతిమీదేవుంది.

[ఇంకా వుంది]

పవిత్రభూమి

దేశానికి పలుగురు ప్రధానమంత్రులను నముకార్చిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో శాంతిప్రదేశలు కరువయ్యాయనీ, ప్రజల ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారనీ మీరు వినగట్టుకుని ప్రచారం చేసినంత మాత్రాన సరిపెట్టుకున్నారని శపపడకండి! ఎలా సేవ చేసి పేరుప్రఖ్యాతులు తెచ్చుకోవాలి గాని, ఇతరులపై దుష్ప్రచారం చేసి, రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం మీ సంకుచిత దోరణికి నిదర్శనం. ఎక్కడో రెండు చోట్ల ఏ కారణాలవల్లనైతేనేం కొంతమంది హరిజనులని ఎవరో తుపాకులతో కాల్చి చంపితే ఇంత రాద్ధాంతం చెయ్యాలా? ఏది కోట్లకు పైగా జనాభా కల అంత పెద్ద రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు కొన్ని జరగడం విడ్డూరమేమీ కాదని సమాధానపడక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధినేతలని, రాజకీయ పార్టీలని, అధికారులని దుయ్యబడతారెందుకు? హరిజనులు, ఇతర బడుగువర్గాలని వృద్ధిలోకి తీసుకురావడానికి అన్ని రాజకీయపార్టీలు పోటాపోటీలుపడినట్లుంటే రాజకీయపార్టీలకి ఈమధ్యకాలంలో జరిపిస్తున్నాయి అని ఆభాండం వేస్తారా? అంతటితో వూరుకోక రక్షక భటాల మీద దుర్మార్గతని, నిజాయితీని శంకిస్తున్నారా? పేస్తులకు రాజకీయ నాయకుల అండదండలుంటాయి అనీ, అందువల్లనే వారిని రక్షక భటాలు పట్టుకోలేకపోతున్నాయి అనీ పీఠిత ఆరోపిస్తున్నారు. పేస్తులను పట్టుకోవడంలేదు మరీ అనుకుంటున్నారు. పోలీసులు ప్రాణాలకు తెగించి, పేస్తుల ఆచూకీతెలుసుకుని పట్టుకోబోతే ఆహాళులను పట్టుకొని అత్యాచారాలు జరుపుతున్నారనీ తిరుగబడుతున్నారన్న నెపంతో నల్లుల్ని చంపేసట్లు చంపుతున్నారనీ మళ్లీ మీరే గొడవ చేస్తారు. అలాకాక నింపాదిగా దర్యాప్తు సాగిస్తుంటే పోలీసు దళంలో అవినీతి ప్రబలిందనీ, వారు రాజకీయ నాయకుల ప్రాపు సంపాదించుకోవడానికి అలవత్వం వహిస్తున్నారనీ విమర్శిస్తారా. ఈ విధంగా ముందు చూస్తే ఒయ్యా— వెనుక చూస్తే గొయ్యి అన్నట్లుగా ఉన్న పరిస్థితిలో ఎవరు మాత్రం ఏమి చేస్తారు? రెంటిలో దేనివల్ల తక్కువ యిబ్బంది కలుగుతుందో దానినే అనుసరిస్తారు. అత్యాచారాలనీ, హత్యలనీ వచ్చే ఆరోపణలను ఎదుర్కొనడం కంటే, అసమర్థత, అవినీతి ఆరోపణలని ఎదుర్కొనడమే నయం అన్న విశ్వాసాభిప్రాయముతో దర్యాప్తు తాపీగానే సాగిస్తున్నారు. మీవంటివారు కొద్దిమందికి యిది నచ్చకపోతే వచ్చే నష్టమేమీ లేదు. పాతకులను పలానా తేదీలోగా బంధించకపోతే పదవికి రాజీనామా చేస్తామని ముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేస్తే అదంతా ఒక స్టంట్ అనీ, ఉత్తరకుమారుని ప్రగల్భమనీ మీరు అపహాస్యం చేస్తారు. దేవతీ మారణహోమానికి కారకులైన వారందరినీ కాకపోయినా, కొంతమందినైనా ప్రభుత్వం పట్టుకోగలిగింది కాబట్టే అదున ఆమ రాజీనామా పంకల్పాన్ని విరమించుకున్నారు గాని లేకపోతేనా..... అందుకు సంతోషించక పోలీసులు పట్టుకున్నవారు పకితీ నేరస్తులనీ, ముఖ్యమంత్రి పరువు కాపాడేందుకే ఈ నాటకం ఆడారనీ నిరర్థక వాదం చేస్తున్నారు. పోలీసుల నిజాయితీని శంకించినట్లుగానే ముఖ్యమంత్రి నిజాయితీని కూడా మీరు శంకిస్తున్నారు. ఇది సబబేనా చెప్పండి! జేపీ హత్యాకాండకు అంతగా స్పందించిపోయిన ముఖ్యమంత్రి సాధువూర్ మారణహోమం తరువాత మళ్లీ ఎలాంటి ప్రతిజ్ఞ చేయలేదేం అని మీ చమ్చు ప్రశ్న. దీటికిమాటిక ముఖ్యమంత్రి రాజీనామా చేసినా, చేస్తానని అన్నా ప్రభుత్వ యంత్రాంగం ఎలా పని చేస్తుందని అనుకుంటున్నారు? ఇప్పుడు అనలు ఆ రాష్ట్రములో ప్రభుత్వం అంటూ ఒకటి పనిచేస్తోందా అని మీ ఎత్తిపొడుపు. హత్యలు జరిగిన ప్రదేశాలకు, కేంద్ర రాష్ట్ర నేతలు, ఉన్నతాధికారులు పోటాపోటీలు పడినట్లుగా వెళ్లి, నిహతుల కుటుంబ లను పరామర్శించి సహాయ వాగ్దానం చేసి వచ్చారన్న సంగతి మీకు తెలిసి కూడా ఇలా కుశంకలు, దుష్టంకలు వెల్లడి చేస్తున్నారంటే ఏమనుకోవాలి? కాపలసింది ప్రజల ప్రాణ, మానాలకు రక్షణయే గాని, పరామర్శలు, వాగ్దానాలు కాదనీ, రక్షణ కల్పించని ప్రభుత్వం, ప్రభుత్వమే కాదనీ మహా ఇదిగా వాదిస్తున్నారు. పది కోట్లమంది జనానికి అన్ని దృశ్యలు రక్షణకభటులని కాపలా పెట్టడం సాధ్యంకాదని అంగీకరిస్తూనే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికిగాని, అధికార యంత్రాంగానికిగాని నేరస్తులని పట్టుకొనటం సంగతి అటు ఉంచి, నేరాలని నిర్మూలించటంగా ఖండించే ధైర్యం కూడా లేదని మీరు నిందిస్తున్నారు. పంజాబ్‌లో పరంపరంగా హత్యలు జరిగిపోతే, ఎంతమంది పాతకులని పట్టుకున్నారని ప్రశ్నిస్తూ, రాజకీయ నాయకులకు, అధికారులకు నేరస్తులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వార్తలు సృష్టిస్తున్నారు. నాయకుల అండ చూచుకొనే కొందరు స్వైరవిహారం చేస్తున్నారనీ, చట్టం పట్ల నిర్లక్ష్య భావం, అహంకారం, ప్రబలడానికి ఇదే హేతువనీ ఏదో గొప్ప పరిశోధన చేసి తెలుసుకున్నట్లు చెబుతున్నారు. నాగపూర్ రైల్వేస్టేషను వద్ద ఇటీవల జరిగిన గొడవని ఇందుకు నిదర్శనంగా పేర్కొంటున్నారు. ప్రపంచంలో మరెక్కడా నేరాలు జరగడంలేదా? ఆ దేశాలవారు పాపం ఏగాలా పని పెడుతున్నారా? ఇకనైనా తెలుసుకోండి. అవినీతి చూడకిగానే నేరాలు కూడా ప్రపంచ సమస్య అనీ గ్రహించండి. ఏమిటి లిక్క మొహం పెట్టారు! ప్రపంచ సమస్యలు మనసం చేసుకోవలసినవేగాని, పరిష్కారమయ్యేని కాదని వాపోతున్నారా? మీ ఇష్టం.

— వెం. రా.

కిష్కింధకాండ

యామిలోల ధర్మనాథ స్వామి

52 వ సర్గ

బ్రూహి ప్రత్యుపకారార్థం
కింతే కుర్యంతు వానరాః

ఇప్పుమ్మా! కృతజ్ఞులైయీ వానరులు నీకు ప్రత్యుపకారముగా ఏమి చెయ్యాలో చెప్పు.....

—సీతముక్తాతు వర్చిజ్ఞా
వానరై ప్రేషయాయాంప్రభా 18

ప్రత్యుపాచ తత స్సర్వా
విదం వానర యోధపాన్

అంతకి మాటగా హనుమంతుడు చెప్పిన దంతా విని స్వయంప్రభ వానరవీరుల వందరనూ కలయజూచి ఇలాగన్నది.

సర్వేషాం పరితుష్టాస్మి
వానరాణాం తపస్వినామ్ 19

చరంత్యా మమ ధర్మేణ
న కార్యమిహకేన చిత్

మీ సాహసానికీ చర్యకూ రాకకూ నంతో షించాను నేను ఇక్కడ తపో వృత్తికి తగిన ధర్మము ననుసరించి ఉంటున్నాను. వాకు ఎవరూ చెయ్యవలసేది ఏదీ లేదు.

ఏవ ముక్తస్తుభం వాక్యం
తాపస్యా ధర్మం సంహితమ్ 20

ఉవాచ హనుమాన్ వాక్యం
తామనిందిత వేషి తాం

నిజమే సర్వసంగ పరిత్యాగంచేసి తాపస వృత్తితో కొండ గుహలో కాలంగడుపుతూన్న వ్యక్తికి ఒకరు చెయ్యవలసేది ఏమి ఉంటుంది. ఆమె మాట నిర్వాడు హనుమంతుడు. పూజ్యమూర్తియై కనిపిస్తూన్న స్వయం ప్రభనుచూసి ఇలా అన్నాడు.

—: రక్షించు :—

కిం త్వాం ప్రపన్నాస్స్మః
సర్వే వైధర్మచారిణీమ్ 21

యః కృత సమయోనస్మాకం
సుగ్రీవేణ మహాత్మనా

తత శ్శోకాతి క్రాంతః
బిభేద పరిపరి తామ్ 22

ధర్మ మార్గాన నిత్య నిర్మాణ జీవితం గడుపుతూన్న నిమ్మ శరణు కోరుతు న్నాము. మా తల్లి నిమతపస్విని! నీతపోవనంకై సుగ్రీవుడు మకిచ్చిన గడువు లోగు మాలో ప్రవేశించినవాటికి అయిపోయింది.

పి త్యస్మాన్లాద్వారా
దూరం తు మర్షణీ
ముందుగా [illegible] కు చేయ్యవలసేది
అలించు. [illegible] గుండెదడ
పుట్టిం మీ గుహ [illegible] బయటపడే
[illegible] మార్గాన్ని

(సం)

శిక్షణం

8—1—1982 శుక్రవారం

శక సం. 1903 పుష్యం—18

* మేషం : ధన సేకరణకు ప్రయత్నాలు చేస్తారు. ముందు వెనుక లాలోచించి, యింకాకొన్ని వ్యవహారాలు జాగ్రత్తగా చేయదగినవి ఉంటాయి.

* వృషభం : నూతన విషయాలు తెలిసికొంటారు. నూతన వ్యక్తులను కలిసికొంటారు. నూతన వస్తు సేకరణకు ప్రయత్నించే మార్గమున్నది.

* మిధునం : మీ తాలూకు వస్తువులు మతిమరుపు వలన కొందరు పోగొట్టుకోవటం చెప్పదగిన అంశం. ధనలోపం కలిగినా పెద్దగా బాధపడనవసరం లేదు. రాజకీయంగా శుభదినమే.

* కర్కాటకం : ధన సేకరణ ప్రయత్నాలు, ధాన్య సేకరణ విధానంలో పరిశ్రమచేస్తే మేలున్నది. ధనాదాయం అప్రయత్నంగా సంభవం.

* సింహం : మీ కు కావలసినవారు సహాయం చేయనున్నారు. మీ పరిస్థితులందు, రాజకీయం, వ్యవహారరీత్యా మెరుగుపడే దిన మని గ్రహించాలి. ఆరోగ్య లోపంలేదు.

* కన్య : బ్యాంకుల్లో పనిచేసేవారికి, కార్మికరంగంలోనివారికి, వైద్యవృత్తి, కథ విధానంలో చేయితిరిగినవారికి, రాజకీయ వాదులకు మంచిదినం.

* తుల : క్రీడారంగంలో కొందరకు, రాజకీయంగా కొందరకు, ప్రయత్నంగా అంతో యింతో చేతికి అందే మార్గం కొందరకు లభ్యం కానున్నది.

* వృశ్చికం : మీకు బాగా కావలసిన వారు, మీతో సన్నిహితంగా ఉండేవారు, మీ మేలు కాంక్షించేవారు, మీ వ్యవసాయం చూచేవారు, ఈ దినం తటస్థపడనున్నారు గమనించండి.

* ధనుస్సు : అవకాశాలు నాలుగు విధాలగు దినం. లేనిపోని పనులలో తప్పని సరిగా తొక్కం పుచ్చుకోవలసి వస్తుంది. ఆలోచించి మరీ మెలగండి.

* మకరం : నూతనంగా ఒక కార్యక్రమము వ్యక్తిని కలుసుకోనున్నారు. నూతన విషయాలు అనేకం తెలుసుకోనున్నారు. ధనాదాయం కూడా స్వల్పంగా గలదినమే.

* కుంభం : మీ పరిస్థితులు ఈ దినాన్నుండి క్రమంగా మెరుగు అయ్యే అవకాశాలున్నాయి. ప్రయాణం చేయవలసిన వ్యవహారం ఏదో తటస్థపడనున్నది.

* మీనం : ధనలబ్ధి గలదినం. నల్గురతో సామరస్యంగా మెలగవలసిన దినం. రాజకీయంగా, క్రీడారంగపరంగా కొందరకు మేలు నేకూరగల దినమే.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

రాబడి ఆధారంగా చక్కెరకోటా నిర్ణయం న్యాయమా?

మన ఆంధ్రరాష్ట్రంలో ఆదాయం ప్రతిపదికగా నిత్యావసర వస్తువుల సరఫరా కార్డులపై పెచ్చు తగ్గులుగా చక్కెర యివ్వటానికై నిర్ణయించేశారు. ఈనిర్ణయం గ్రామాలలో గ్రామాధికారులు చేయటం వలన, గ్రామాలలో నివసించేవారు 100కి 90 మంది నిరక్షరాస్యులు కావటం వలన సర్వే సక్రమంగా జరగలేదు. గ్రామాధికారులు ప్రజలదగ్గరకు వెళ్లకూడా వారుఎందుకు వివరములు సేకరిస్తున్నది చెప్పకుండా వారుకు వెళిపోతే, మరికొంతమంది ఆదాయం హెచ్చుచెబితే పంచాయతీవారు యిల్లువన్నులు హెచ్చువేస్తారని చెప్పి హెచ్చు ఆదాయం వచ్చినవారికి కూడా తక్కువ ఆదాయం వాసారు. యింతకూ వివరములు సేకరించిన వారికి కూడా ఆదాయాన్ని బట్టి కార్డులు యిస్తారని తెలియకపోవటమే కొంత కారణమని ప్రజలు పిర్యాదులు చేస్తున్నారు.

ఏది ఎలాఉన్నా ఆదాయం ప్రతిపదికగా రేషన్ కార్డులు యివ్వటం ఎంత మాత్రం ఆమోదయోగ్యంకాదు. ఎందుకంటే ఒక కుటుంబంలో భార్యాభర్తలు యిద్దరే ఉంటారు. వారు ఉద్యోగస్తులైతే వారి ఆదాయాన్నిబట్టి వారికి 'ఏ' కార్డు వస్తుంది. అదేపదిమందిఉన్న కుటుంబం కూలివారై ఉంటారు. వారి ఆదాయం మూడు వందలై ఉంటుంది. వారికి ఆదాయం ప్రకారం 'సి' కార్డు వస్తుంది, దీనివలన యిద్దరే ఉన్న కుటుంబం వారికి 5 కేజీల పంచదార వస్తే, పదిమందిఉన్న కుటుంబంవారికి కేజి పంచదార మాత్రమే వస్తుంది. యిద్దరికి అయిదు కేజీల పంచదార ఎక్కువవుతుంది. పదిమందికి కేజి పంచదార తక్కువవుతుంది. ఈ పద్ధతివలన దాదాపుగా మధ్య తరగతి వారందరికి 'సి' కార్డులే వస్తాయి. వారికి వచ్చిన కేజి పంచదార చాలక ఫ్రీ మార్కెటులో హెచ్చుధరకు పంచదార కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ధనిక వర్గం వారందరికి అవసరానికి మించి పంచదార సరఫరా అవుతుంది యిది ఎంతవరకు న్యాయం? అందరికి ఆమోదయోగ్యం కాని, ఉపయోగంలేని ఈ పథకాన్ని ఏ ప్రతిపదికగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందో తెలియటంలేదు. సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో అర్థం కాదు.

మన పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్రంలోకూడా ఆదాయం ప్రతిపదికగా రేషన్ కార్డులపై పెచ్చు తగ్గులుగా చక్కెరకోటా యివ్వటానికై తమిళనాడు ప్రభుత్వం రూపొందించిన పథకం చెల్లదని, అందుకు ప్రత్యామ్నాయ పథకం ప్రవేశపెట్టమని మద్రాసు హైకోర్టు 25-12-81 తేదీన తీర్పునిచ్చింది.

"శ్రీవాణి"

మనిషిరాళ్లు

1. వరకట్నం : ప్రతి ఆడ పిల్ల తండ్రి అస్తిలోసంపాదించే భాగము.
2. వర్ణాంతర వివాహాలు : నేటి సమాజములో పెద్దలు నిర్ణయించిచేసే వివాహాలకే ప్రాధాన్యత లేదు.అటువంటిది వర్ణాంత వివాహాలకు స్థానము ఎక్కడ ?
3. ప్రేమ వివాహాలు : ఆర్థిక స్వతంత్రులు అయితే పర్వాలేదు.
4. నేటి సినిమాలు నైతిక ఎతనానికి నాంది.
5. నా అభిమాన నటి: సావిత్రి.
6. నా అభిమాన నటుడు : జగ్గయ్య.
7. దేవుడు: మానవులనిర్మిస్తూ లను తిలక్రిందులు చేసే అద్భుతశక్తి.
8. మన నవలలు :వ్యాపార పరిధిలో కేంద్రీకృతమైనవి.
9. నా అభిమాన రచయిత్రి: సి. ఆనందరావుం.
10. నా అభిమాన రచయిత : విశ్వకవి రవీంద్రనాథటాగూర్.
11. నేటి రాజకీయాలు :వూసర వెల్లిలాగా రోజుకు ఒకపార్టీ పుట్టుకు వ్యవధిలేదు. అటువంటి స్వార్థపు రాజకీయనాయకులకు దేశపరిస్థితులు ఎట్లాఉంటే వారికి ఏమి?
12. నా అభిమాన రాజకీయనాయకుడు : నిస్వార్థపు దేశభక్తుడు లోక్ నాయక్ శ్రీ జయ ప్రకాష్.
13. నాఅభిమాన రాజకీయ నాయకురాలు: శ్రీమతి సరోజినీ నాయుడు.
14. నేటివెలలు : ఎనలేనికోరికలు కొరగాని వెలలకు దాసోహము చేస్తున్నాయి.
15. నేటివిద్య :గుర్తింపుతూన్నము.

1. వరకట్నం : నమాజం మారి నప్పుడే 'వరకట్నం' అనే పిశాచాన్ని దూరంగా ఉంచగలం.
2. వర్ణాంతరవివాహాలు: కులం, మతం మన నిర్మించుకున్న అడ్డుగోడలు, వర్ణాంతర వివాహాలుచేసుకోవడం తప్పు కాదని నా అభిప్రాయం.
3. ప్రేమ వివాహాలు : విజయవంతం కానిది.
4. నేటి మన సినిమాలు :'ఇతి వృత్తం లేనివి.'
5. నా అభిమాన నటి : జయసుధ.
6. నా అభిమాన నటుడు : కమల్ హాసన్.
7. దేవుడు : 'సర్వాంతర్యామి.''
8. మన నవలలు : యువతను తప్పుదారి పట్టించేవి.
9. నేటి వెలలు :ప్రయాన లేకుండా చంద్రమండలం చేరుకుంటున్నాయి.
10. నా అభిమాన రచయిత్రి : యుద్ధనపూడి సులోచనరాణి.
11. నా అభిమాన రచయిత దేవులపల్లికృష్ణశాస్త్రిగారు.
12. నేటి రాజకీయాలు పెవ్వు ముకలేని ప్రాణులలాంటివి.
13. నా అభిమాన రాజకీయనాయకురాలు : శ్రీమతి ఇందిరా గాంధి.
14. నా అభిమాన రాజకీయ నాయకుడు మహాత్మాగాంధిజీ.
15. నేటి విద్య: దేనికి ఉపయోగపడని 'అపవిదం'.

కొచ్చర్ల కోట ఇందిర, అప్పుడూరపేట.

అరిగిన చెప్పులు, నలిగిన సర్టిఫికెట్లు నిరర్థకమైనవి గా వున్నాయి.

మందిడుపూర్యకుమారి,గుంటూరు

పరిచయం

పేరాల సుబ్రహ్మణ్యం

ఉప్పుగుండూరు స్వగ్రామమునుండిన పేరాల సుబ్రహ్మణ్యం 'వసంతసేన' అనే పేరుతో "వా అమ్మకథ" సినిమాకు దర్శకత్వం వహించాడు. బాలాజీ అర్బన్ వారి చిత్రం "వగ వూరి పెద్దమనుషులు" అతను దర్శకత్వం వహించిన మొదటి సినిమా అయినా అది ఇటీవలనే విడుదలయింది. 1969 లో అతను చలన చిత్ర పరిశ్రమలో ప్రవేశించి తొమ్మిది సంవత్సరాలు బి. వి. ప్రసాద్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. "త్రిలోక సుందరి", "మనవూరి పాండవులు" చిత్రాలకు కథ వ్రాశాడు. సినిమా పరిశ్రమలో ప్రవేశించక ముందు అతను సాంఘిక నాటకాలలో నటించాడు. చలన చిత్రాలకి వాణిజ్యం ముఖ్యమే గాని, సాంఘిక ప్రయోజనానికి చెరుపు జరుగరాదని అతని అభిప్రాయం. సినిమాలవల్ల ప్రజలలో హింస రాకపోవచ్చు. స్వయంగా చూచి, అనుభవించిన సంఘటనలను కథలుగా వ్రాసి, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అశ్లీలానికి, అసభ్యతకు చోటివ్వకుండా మంచి సినిమాలను నిర్మించడం అతని ధ్యేయం. అతను దర్శకత్వం వహించిన "మావూరి పెద్దమనుషులు" వూరికాకముందే "వా అమ్మ కథ", "మనవూరి రాముడు" చిత్రాలకి దర్శకత్వం వహించే అవకాశాలు అతనికి లభించాయి. వాణిజ్యానికి ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు ప్రేక్షకులు మెచ్చే చిత్రాలను తీయాలని అతని కోరిక. అలాంటి చిత్రాల ప్రభావం ప్రజల మీద ఎంత ఉంటుందో తనకు తెలియదని అతను అన్నాడు.

— వి. ఎస్. అవధాని

విజయవాడ యందలి ఒకేఒక హోటల్
హోటల్
కంధారి
ఇన్‌టర్నేషనల్
ఈక్రింది అధునిక వసతులకు నిలయం
ఏసీ గదులు & స్వీట్స్ • శాఖాహార & మాంసాహార వంటకములు
• కాన్ఫరెన్స్ & బ్యాంకెట్ హాల్సు • షాపింగ్ ఆర్కేడ్ • ఫోనులు
• వేడినీటి వస్సీటి నిరంతర వసతులు • టైప్‌డ్-ఇన్-మ్యూజిక్.....
• ప్రిన్సెస్ బార్ • సౌలెస్ వైనీస్
(స్పెషాలిటీ) రెస్టారెంటు • తందూర్
బార్‌బిక్యూ • కాఫీషాపు (డే & నైట్)
హెచ్చార్ కోట ఇందిర, అప్పుడూరపేట.
హెటల్ కంధారి
ఇన్‌టర్నేషనల్
అప్పిరేటు, విజయవాడ 520 010.
ఫోన్ 61311
టెలెక్స్: "HOTKAN".
కోడ్: 271 HKI IN
ADWAVE/HKI/1868/TEL

మాడూరి సమస్య

(ఈ క్రింది మావూరి సమస్య పంపిన వారందరికీ ఒకనెల రోజుల పాటు 'ఆంధ్రప్రతిక' సంపుతాము శాకల్యాన్నిబట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈసమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.

యాంకి

ఇక్కడ ఆడవారికి పాయిఖానాలులేవు. వైద్య వసతులు కూడాలేవు.

యు. మంగేష్, కేర్ చెన్నపు, యాంకి, ఆత్మకూరు తాలూకా, (మ. న.) 509130.

గుండ్లూరు

మాఊరి విధిదీపాలు వెలగటంలేదు.

పి. వి. సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, గుండ్లూరు, వయా నందలూరు రాజంపేట తాలూకా (కడప).

కొణిజర్ల

మా గ్రామంలో ఆడవారికి పాయిఖానా పదుపాయంలేదు.

వంబూరి రామకృష్ణ ఆంజనేయ ప్రసాదరావు, గోవయ్యగారి కుమారుడు, కొణిజర్ల, తిరువూరు తా. (కృష్ణా).

సావిత్రి పేరిట వార్షిక బహుమతి

విజయవాడ, జనవరి 6 : కీ. శే. నటి శిరోమణి సావిత్రి పేరిట ఏటా ఒక కళాకారిణిని సన్మానించి రు. 516 బహుమతిగా యివ్వాలని కవితా కళాలయ సంస్థ నిర్ణయించింది. సంస్థ శ్రీ బొప్పన వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై శ్రీమతి సావిత్రి మృతికి సంతాపం ప్రకటించింది. సినీ సహకార దర్శకుడు శ్రీ కె. నిరంజన్, ప్రధాన కార్యదర్శి శ్రీ సూపెట్టి చంద్రమోహనరావు, శ్రీ వి. హరిశ్రీనివాస్, కోట రామచంద్రమూర్తి, ఎన్. రామారావు, విజయకుమార్ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి సావిత్రి పేరిట ఒక ఆడిటోరియం నిర్మించాలని తెలుగు కళావాహిని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంస్థ సమావేశంలో సర్వశ్రీ ఎం. కె. ఎస్. చలంరెడ్డి, మల్లాది రామకృష్ణ,మల్లంపల్లి లక్ష్మీనారాయణ, ఎం. జె. వి. డి. ప్రసాద్, [illegible] మహేష్‌బాబు, కె. రాజబాబునయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ శ్రీమతి సావిత్రి మృతికి సంతాపం ప్రకటించారు. సంస్థ ఆధ్వర్యాన శ్రీ పిన్నా వెంకటేశ్వరరావు అధ

STEEL AUTHORITY OF INDIA LTD.

VISAKHAPATNAM STEEL PLANT

కన్‌స్ట్రక్షన్ డిపార్టుమెంట్, 2వ అంతస్తు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కాంప్లెక్స్,
విశాఖపట్నం-530 020

Telephone—64370 (10 lines) Telegrams—"VISTEEL"
Telex—No. 0495—334

టెండరు నోటీసు నం. VSP—33 తే 1981—82 తేది 28—12—1981

